


# విజయభాను




విశాఖపట్నం, బుధవారం 14-02-2018 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 41 సంచిక : 152 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## హరోం.. హర..

### ఆకట్టుకుంటోన్న రుద్రాక్ష శివలింగం



హైదరాబాద్: సికింద్రాబాద్ రాష్ట్రపతి రోడ్‌లోని గుజరాతీ భవన్‌లో గుజరాతి సేవ సధన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రుద్రాక్ష శివలింగం భక్తులను ఎంతగానో ఆకట్టుకుంటోంది. మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా నేపాల్ నుంచి తీసుకొచ్చిన సుమారు 1.25 లక్షల రుద్రాక్షలతో నిర్మించిన ఈ శివలింగానికి నిర్వాకులు ప్రత్యేక పూజలు చేస్తున్నారు. జాగరణ సందర్భంగా సాయంత్రం ప్రత్యేక పూజా కార్యమాలు నిర్వహించారు. భక్తులను ఆకట్టుకుంటున్న ఈ రుద్రాక్ష శివ లింగాన్ని దర్శించుకొనేందుకు నగర నలుమూలల నుంచి భక్తులు పోటెత్తుతున్నారు. ఈ రుద్రాక్ష శివలింగం 11 రోజులపాటు భక్తుల దర్శనం కోసం ఉంచనున్నట్టు నిర్వాహకులు తెలిపారు. ఈ రోజులలో విరాళంగా వచ్చిన నగదును గుజరాత్‌లోని అనాథ ఆశ్రమానికి పంపనున్నట్టు తెలిపారు. రుద్రాక్ష లింగాన్ని దర్శించుకొనేందుకు వచ్చిన భక్త జనానికి పలువురు గుజరాతీ యువతీ యువకులు ఉచితంగా సేవలందిస్తున్నారు.

**దేశమంతటా నమశ్శివాయ నామస్మరణ**

దేశం మొత్తం శివనామస్మరణతో మారుమ్రోగుతోంది. శివరాత్రి పర్వదినాన్ని హిందువులు భక్తి శ్రద్ధలతో జరుపుకుంటున్నారు. మంగళవారం తెల్లవారుజామునే పుణ్యస్నానాలు ఆచరించి దైవదర్శనం చేసుకుంటున్నారు. శివాలయాల్లో పూజా పునస్కారాలు వైభవంగా జరుగుతున్నాయి. ముక్కంటిని కొలిచి ముక్తి మార్గాన్నిపొందేందుకు తెల్లవారిజామునుంచే భక్తులు ఆలయాలముందు క్యూ కట్టారు. మధ్యప్రదేశ్‌లోని జ్యోతిర్లింగ క్షేత్రం ఉజ్జయినిలో భక్తులు ఉదయం నుంచి బారులు తీరారు. తెల్లవారు జామునుంచే అర్చనలు మొదలయ్యాయి. ఈ క్షేత్రంలో శివుడ్ని మహాకాళేశ్వరుడిగా కొలుస్తారు. ఈ తరువాయి 2లో

## ఏప్రిల్ 6న వైకాపా ఎంపీల రాజీనామా

- పార్లమెంట్ సాక్షిగా ప్రత్యేక హోదా తాకట్టు
- ఏపీకి హోదా ఒక్కటే సంజీవిని
- బాబు పాలనలో ఏ ఒక్కరూ సంతోషంగా లేరు
- నెల్లూరు బహిరంగ సభలో జగన్



నెల్లూరు: పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు పూర్తయ్యే లోపు కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ప్రకటించకపోతే ఏప్రిల్ 6న తమ పార్టీ ఎంపీలు రాజీనామా చేస్తారని వైకాపా అధినేత వైఎస్ జగన్ ప్రకటించారు. మంగళ వారం ఆయన శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కలిగిరిలో జరిగిన ప్రజాసంకల్పయాత్ర బహిరంగ సభలో ఈ వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర విభజన సందర్భంలో చంద్రబాబునాయుడు ప్రత్యేక హోదా ఒక్కటే సంజీవిని అన్నారని, ఆ తర్వాత మాటమార్చి హోదా కంటే ప్యాకేజీయే మేలు అంటూ పార్లమెంట్ సాక్షిగా ప్రత్యేక హోదా హామీని తాకట్టు పెట్టారని జగన్ ధ్వజమెత్తారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా సాధనపై వైకాపా మాత్రమే ప్రారంభం నుంచి పోరాడుతోందన్నారు. ఏపీకి హోదా తరువాయి 2లో



## ఏవోబీలో రెడ్ అలర్ట్..

### ఎప్పుడేం జరుగుతుందో? .. ఉలిక్కిపడిన ఆంధ్రా-ఒరిస్సా ప్రాంతం

### మావోయిస్టు శిబిరాలు ధ్వంసం .. మావోయిస్టుల వేట కోసం భారీగా బలగాలు

విశాఖపట్నం: సుదీర్ఘ విరామం తర్వాత పోలీసులకు మావోయిస్టులకు మధ్య జరిగిన ఎదురుకాల్పులతో ఆంధ్రా-ఒడిశా సరిహద్దు ప్రాంతం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. ఏవోబీలోని కటాఫ్ ఏరియా జొడొంబో పంచాయతీ టికర్‌పాడు అటవీ ప్రాంతలో మావోయిస్టులు నిర్వహిస్తున్న శిబిరాన్ని ఒడిశాకు చెందిన ఎస్‌వోజీ, డీవీఎఫ్ బలగాలు, ఆంధ్రా గ్రేహౌండ్స్ బలగాలు సంయుక్తంగా ధ్వంసం చేశాయి. అయితే ఈ సంఘటన నుంచి మావోయిస్టు పార్టీకి చెందిన నాయకులు పెద్దయెత్తున తప్పించుకున్నట్లు పోలీసులు భావిస్తున్నారు. దీంతో వారి కోసం భారీ ఎత్తున బలగాలు రంగంలోకి దిగాయి.

మావోయిస్టులు తప్పించుకునే వీలున్న ప్రాంతంలో పెద్దయెత్తున గ్రేహౌండ్స్ మరియు ప్రత్యేక పార్టీ బలగాలను మోహరించారు. దీనికి తోడు తరువాయి 2లో

## పవన్ కమిటీకి శ్వేతపత్రం ఎందుకు చూపించాలి?

- టీడీపీ పొలిటికల్ జిమ్మిక్కులు చేస్తోంది
- అష్టవంకర్లతో ఉన్న గదిని నాకు కేటాయించారు..
- బీజేఎల్పీ నేత విష్ణుకుమార్‌రాజు ఫైర్



విశాఖపట్టణం: పవన్ కల్యాణ్ నేతృత్వంలో ఏర్పడుతున్న నిజనిర్ధారణ కమిటీకి ఏం అధికారముందని శ్వేతపత్రం చూపాలని బీజేఎల్పీ నేత విష్ణుకుమార్ రాజు పేర్కొన్నారు. మంగళ వారం ఆయన విశాఖలో విలేకరులతో మాట్లాడుతూ... తెలుగుదేశం పార్టీ పొలిటికల్ జిమ్మిక్కులు చేస్తోందన్నారు. అంతేగాక బీజేపీపై టీడీపీ బురదజల్లాలని చూస్తోందని విష్ణుకుమార్ తరువాయి 2లో

## విమర్శలు కాదు.. నిరూపించండి

### మంత్రి అయ్యన్న పాత్రుడు



విశాఖపట్నం: రాజకీయ ప్రయోజనాలు ఆశించే బీజేపీ నాయకులు విమర్శలు చేస్తున్నారని మంత్రి అయ్యన్న పాత్రుడు అన్నారు.

వ్యక్తిగతంగా పార్టీపరంగా బీజేపీతో కలిసే ఉండాలని కోరుకుంటున్నానని చెప్పారు. సీఎం, ప్రభుత్వం మీద అవినీతి ఆరోపణలు చేసే నాయకులు.. వాటిని నిరూపించాలని చాలెంజ్ చేశారు.

విష్ణు కుమార్‌రాజుది చిన్న పిల్లాడిలాంటి మనస్తత్వం అని వ్యాఖ్యానించారు. విష్ణుకుమార్ రాజుకు ఇచ్చిన ప్రాధాన్యం.. చంద్రబాబు తమకు కూడా ఇవ్వలేదేమో? అని అయ్యన్న వ్యాఖ్యానించారు.

## త్రిపురలో అధికారం భాజపాదే



అగర్తల : వరుస విజయాల పరంపరను కొనసాగిస్తూ త్రిపురలోనూ భాజపా జెండా ఎగురవేస్తామని భాజపా జాతీయాధ్యక్షుడు అమిత్ షా ధీమా వ్యక్తం చేశారు. సోమవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వివిధ నియోజకవర్గాల్లో ప్రజల నుంచి వెల్లువెత్తుతున్న స్పందన చూస్తుంటే భాజపా పాలిత 20వ రాష్ట్రంగా త్రిపుర నిలువబోతోందని ఆయన ఆశాభావం వ్యక్తంచేశారు. ప్రధాని నరేంద్రమోదీ చరిష్మాతో అంతకుముందు తమ పార్టీ తరువాయి 2లో

## మార్చి 15నుంచి అంతర్జాతీయ సర్వీసులకు పూర్తి సన్నద్ధం

### తొలి అవకాశం ఎయిరిండియాకే..

### ఆ తర్వాతే.. విమానయాన సంస్థలకు ఆహ్వానం

### మే నుంచి విదేశాలకు ఎగిరిపోయే అనుసంధానం

### సిద్ధమైన టెర్మినల్ భవనం



అమరావతి : గన్నవరం విమానాశ్రయం నుంచి అంతర్జాతీయ సర్వీసులు నడిపేందుకు పూర్తి సుముఖంగా ఉన్నామంటూ.. మార్చి 15 తర్వాత అధికారులు ప్రకటించనున్నారు. ఆ తర్వాత.. విమానయాన సంస్థలు సర్వీసులను విదేశాలకు ఇక్కడి నుంచి నడపొచ్చని ఆహ్వానించనున్నారు. ఆ తర్వాత ముందుకొచ్చే విమాన సంస్థలు.. 45 రోజుల ముందు షెడ్యూల్‌ను ప్రకటిస్తాయి. షెడ్యూల్‌ను విడుదల చేశాక టిక్కెట్ల అమ్మకం ప్రారంభమవుతుంది. మే నుంచి అంతర్జాతీయ సర్వీసులు గన్నవరం నుంచి నేరుగా విదేశాలకు నడవనున్నాయి. దీనికోసంఅవసరమైన సన్నద్ధతపై విమానాశ్రయంలో సోమవారం నిర్వహించిన ఇమ్మిగ్రేషన్ శిక్షణ తరగతుల కార్యక్రమంలో అధికారులు చర్చించి.. నిర్ణయం తీసుకున్నారు. విజయవాడ విమానాశ్రయం అంతర్జాతీయ సర్వీసులు నడిపేందుకు సిద్ధంగా ఉందంటూ మార్చి 15న జాయింట్ డిక్లరేషన్‌ను ప్రకటించాలని నిర్ణయించారు. ఈ డిక్లరేషన్‌ను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వానికి సైతం పంపించనున్నారు. ఆ తర్వాత విమానయాన సంస్థలతో ప్రభుత్వం సైతం సంప్రదింపులు జరుపుతుంది.

గన్నవరం విమానాశ్రయంలో ఇప్పటికే అంతర్జాతీయ టెర్మినల్ భవనం సిద్ధమైంది. గతంలో వినియోగించిన పాత టెర్మినల్ భవనాన్నే రూ.2 కోట్లను వెచ్చించి.. అంతర్జాతీయ ప్రయాణికుల రాకపోకలకు అనుగుణంగా మార్పులు చేశారు. మూడంచెల భద్రతా వ్యవస్థ, అంతర్జాతీయ సేవలు అందించేందుకు వీలుగా కస్టమ్స్, ఇమ్మిగ్రేషన్ కార్యాలయాలు, కన్వేయర్‌బెల్ట్‌లు, ఎక్స్‌రే బ్యాగేజీ యంత్రాలను పూర్తిస్థాయిలో అమర్చారు. ప్రస్తుతం ఇమ్మిగ్రేషన్ సేవలు అందించేందుకు అవసరమైన సిబ్బంది ఒక్కటే కొరత ఉంది. సోమవారం నుంచి 13మంది రాష్ట్ర పోలీసు సిబ్బందికి ఇమ్మిగ్రేషన్ సేవలు అందించేందుకు అనుగుణంగా శిక్షణను ప్రారంభించారు.

15 రోజుల్లో వీరికి శిక్షణ పూర్తయి.. సేవలు అందించేందుకు సిద్ధంగా ఉంటారు. ఈలోగా ఇమ్మిగ్రేషన్ సేవల కోసం కేటాయించిన కార్యాలయంలో కంప్యూటర్లు, కేబుళ్లను ఏర్పాటు చేయడం పూర్తవుతుంది. మరోవైపు కస్టమ్స్ విభాగం కూడా ఇక్కడి నుంచి సేవలను అందించేందుకు సిద్ధంగా ఉన్నట్టు ప్రకటించింది. కస్టమ్స్ డీసీ శ్రీకాంత్, ఫారినర్ రీజినల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ (ఎఫ్‌ఆర్‌ఆర్‌వో) భాస్కర్‌రెడ్డి తదితరులు సోమవారం అంతర్జాతీయ టెర్మినల్, ఏర్పాట్లను పరిశీలించారు.

ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఏఏఐ) తరపున అన్ని రకాల సిద్ధంగా ఉన్నామని విమానాశ్రయ అధికారులు వారికి వివరించారు. ఫిబ్రవరి నెలాఖరుకు ఇమ్మిగ్రేషన్ సేవలు అందించేందుకు తాజాగా శిక్షణ తీసుకుంటున్న 13మంది సిబ్బంది సిద్ధమవుతారు. తరువాయి 2లో



# మహిళా శిరోమణి సరోజినీ నాయుడు

## డిప్యూటీ ట్రాఫిక్ కమీషనర్ డా॥ భువనగిరి శ్రీకృష్ణవేణి

విజయనగరం: సరోజినీ నాయుడు మహిళా శిరోమణి అని డిప్యూటీ ట్రాఫిక్ కమీషనర్ డా॥ భువనగిరి శ్రీకృష్ణవేణి అన్నారు. ఎలయన్స్‌క్లబ్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్-105 మరియు గురజాడ విద్యాసంస్థలు సంయుక్తంగా నిర్వహించిన సరోజినీనాయుడు జయంతి మరియు జాతీయ మహిళా దినోత్సవ వేడుకలుకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ భారత జాతీయ కాంగ్రెస్‌కు తొలి మహిళా అధ్యక్షురాలు, ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి తొలి మహిళా గవర్నర్‌గా చరిత్రలో నిలిచిన మహామనీషి అని స్వాతంత్ర్య సమరంలో పాల్గొన్న వీరవనిత సరోజినీ నాయుడు అని నేటి యువత ఆమెను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో తొలుత శ్రీకృష్ణవేణి, జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఎం వి ఆర్ కృష్ణాజీ, ఎలయన్స్ క్లబ్ వైస్ గవర్నర్ గురుప్రసాద్‌లతో కలిసి సరోజినీ నాయుడు చిత్రపటానికి పూలమాల వేసి అంజలి ఘటించారు.

ఈ కార్యక్రమంలో తెలుగునాడు డెవలప్‌మెంట్ ఫోరమ్ అధ్యక్షురాలు కె విమలారాణి, వనితాక్లబ్ అధ్యక్షురాలు ఎం సుభద్రాదేవి, వివేకానంద క్లబ్ అధ్యక్షురాలు గోటేటి హిమబిందు, పాఠశాల కరస్పాండెంట్ ఎం స్వరూప, ప్రధానోపాధ్యాయులు పూడి శేఖర్, సైకాలజిస్ట్ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# విధులు అతిక్రమిస్తే కఠిన చర్యలు

## జిల్లా న్యాయ సేవా సంస్థ కార్యదర్శి శ్రీహరి

విజయనగరం: మన దగ్గరకు వచ్చే బాధితుల సమస్యలతో సహనంతో..ఓపికతోవిని తగిన సూచనలు సలహాలు ఇవ్వాలని విధులను అతిక్రమించి పనిచేస్తే చట్టపరమైన చర్యలు ఎవరికైనా తప్పవని జిల్లా న్యాయ సేవా సంస్థ కార్యదర్శి శ్రీహరి తెలిపారు. స్థానిక జిల్లా కేంద్ర వైద్యశాల ఆవరణలో ఏర్పాటుచేసిన సఖీ న్యాయ సలహా కార్యాలయాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ నాయయ పరమైన హక్కులు.. చట్టాలు తదితర అవహనకు ఏర్పాటు చేసిన సంస్థ కోసం తగిన సూచనలు సలహాలు ఏప్పటిక్పుడు ఇవ్వటానికి న్యాయ సిబ్బంది సిద్ధంగానే ఉంటుందన్నారు. వైద్యం..రక్షణ, న్యాయసలహాలు ఉచితంగా అందిస్తూ వారికి జీవితం పట్ల భరోసా కల్పించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో సఖీ సంస్థ కన్వీనర్ జె.అనిత పోలీస్ సహాయ అధికారి డి.చంద్ర తదితరులు పాల్గొన్నారు.

# శివాలయానికి ఉత్సవ విగ్రహములు బహుకరణ



అన్నవరం : తూ.గో.జిల్లా అన్నవరం గ్రామంలో వెలసిన శ్రీశ్రీశ్రీ గంగ పార్వతి సమేత భూలోకేశ్వర స్వామి వారి ఆలయానికి రాజముండ్రికి చెందిన ఉష టెక్స్‌టైల్స్ అధినేత అల్లక. వీరప్రతాప్ (బాబురావు), సూర్యకుమారి దంపతులు స్వామి వారి ఉత్సవ విగ్రహాలను బహుకరించారు.ఈ కార్యక్రమంలో పురోహితులు సతీష్, చిట్టెం. వాసు తదితరులు పాల్గొన్నారు.

## విజయవాడ కేంద్రంగా రైల్వేజోన్‌కు కుట్ర

### తక్షణమే విశాఖ కేంద్రంగా రైల్వే జోన్ ప్రకటించాలి

విశాఖపట్నం : రైల్వేజోన్ విజయవాడ కేంద్రంగా ఏర్పాటుకు బిజెపి - టిడిపిలు పెద్దఎత్తున లాబీయింగ్ చేస్తున్నట్లు వార్తలొస్తున్నాయి. గతంలో కూడా టిడిపి ఎంపిలు ఈ డిమాండ్‌ను ముందుకు తీసుకొచ్చిన విషయం తెలిసిందే. ఈ చర్యలను సిపిఐ(ఎం) విశాఖనగర కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నది. ౖల్వేజోన్ విజయవాడ కేంద్రంగా ఏర్పాటుకు ప్రయత్నాలు చేయడమంటే ఉత్తరాంధ్ర ప్రజలను వంచన చేయడమే. అంతే కాక రాజధాని, రైల్వేజోన్,హైకోర్టు తదితర ప్రధానమైనవన్నీ ఒకేచోట ఏర్పాటు చేయడమంటే రాష్ట్రవిభజన ఉద్యమాలకు మరొక సారి తెరలేపడమే అవుతుంది.

**మొదటి పేజీ తరువాయి**

## ఏప్రిల్ 6న వైకాపా ఎంపీల రాజీనామా

ఒక్కటే సంజీవిని అన్నారు. ఇందుకోసం కార్యాచరణ ప్రకటించారు. మార్చి 1న వైకాపా ఎమ్మెల్యేలు, ఎంపీలు కార్యకర్తలు కలిసి అన్ని జిల్లాల కలెక్టరేట్‌ల ఎదుట ధర్నాలు చేస్తారని స్పష్టం చేశారు. మార్చి 3న తాను పాదయాత్ర చేస్తున్న స్థలం నుంచి ఎమ్మెల్యేలు, ఎంపీలు, పార్టీ సీనియర్ నేతలను దిల్లీకి పంపనున్నట్టు జగన్ తెలిపారు. మార్చి 5న వారంతా ప్యాకేజీ మాకొద్దు - హోదా మా హక్కు అనే డిమాండ్‌తో దిల్లీలో ధర్నా చేస్తారని అన్నారు. మార్చి 5 నుంచి నెల రోజులపాటు పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు కొనసాగుతాయని, ఎంపీలంతా పార్లమెంట్ హాలులో హోదా కోసం పోరాడుతారన్నారు. బడ్జెట్ సమావేశాల పూర్తయ్యేలోపు హోదా ప్రకటించకుంటే చివరి రోజు ఏప్రిల్ 6న వైకాపా ఎంపీలు రాజీనామా చేసి బయటకు వస్తారని జగన్ వెల్లడించారు.

బాబు పాలనలో ఏ ఒక్కరూ సంతోషంగా లేరు

చంద్రబాబు నాయుడు పాలనలో ఏ ఒక్కరూ సంతోషంగా లేరని వైసీపీ అధ్యక్షుడు, ప్రతిపక్ష నేత జగన్మోహన్ రెడ్డి విమర్శించారు. ప్రజా సంకల్ప యాత్రంలో భాగంగా మంగళవారం నెల్లూరు జిల్లా, కనిగిరిలో బస్టాండ్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ ప్రజలకు రేషన్ షాపుల్లో బియ్యం తప్ప ఏమీ ఇవ్వడం లేదని అన్నారు. ఆ బియ్యం కూడా కుటుంబంలో ఐదారుగురు ఉంటే... అందులో ఒకరిద్దరి వేలు ముద్రలు పడడంలేదని రేషన్ కత్తిరిస్తున్నారని ఆయన విమర్శించారు. ఏపీలో పెట్రోల్ ధరలు ఇతర రాష్ట్రాల కంటే ఎక్కువగా ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే రోజా, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

## ఏవోబీలో రెడ్ అలర్ట్..

సంఘటనా స్థలంలో లభ్యమైన కిట్ బ్యాగుల్లో ఏమైనా కీలక సమాచారం లభిస్తుందేమోనని పోలీసులు ఆరా తీస్తున్నారు. 2016లో రామ్‌గుడా ఎన్‌కౌంటర్‌లో పెద్ద ఎత్తున నాయకులను కోల్పోయిన మావోయిస్టు పార్టీ ఆ దిశగా దిద్దుపాటు చర్యలకు ఉపక్రమించింది. ఈ క్రమంలోనే కేంద్ర కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శిబిరంపై పోలీసు బలగాలు పెద్దయెత్తున దాడిచేసి ధ్వంసం చేశాయి. రామ్‌గుడా ఎన్‌కౌంటర్ తరువాత అప్రమత్తంగా ఉన్న మావోయిస్టులు పోలీసుల దాడికి ఎదురు తిరిగి తప్పించుకున్నారు. అయితే తప్పించుకున్న మావోయిస్టులను నిలువరించడానికి గాను ఏవోబీలో పెద్ద ఎత్తున బలగాలను దించారు. హెలీకాప్టర్ ద్వారా బలగాలను సరిహద్దు గ్రామాలకు తరలిస్తున్నారు. సరిహద్దు గ్రామాల్లో ఎక్కడపడితే అక్కడ బూట్ల చప్పుళ్లు వినబడుతున్నాయి. దీంతో ఎప్పుడు ఏం జరుగుతుందోనని గిరిజనులు బిక్కుబిక్కుమంటూ కాలం వెళ్లదీస్తున్నారు. ఏవోబీలో తాజా పరిస్థితిని మల్కాన్‌గిరి జిల్లా ఎస్పీ జగ్మోహన్ మీనా, విశాఖ జిల్లా ఎస్పీ రాహుల్‌దేవ్ శర్మ సమీక్షిస్తున్నారు.

## హరోం.. హర..

మందిరంలో శివుడు దక్షిణాది ముఖంగా ఉండడం ఒక విశేషం. జ్యోతిర్లింగం, మహాశక్తిపీఠం కలిసి ఉన్న క్షేత్రాల్లో ఉజ్యయిని ఒకటి.

పుణె సమీపంలోని భీమ శంకర ఆలయంలో భక్తులు ప్రత్యేకపూజలు నిర్వహించారు. భీమా నది ఒడ్డున ఉన్న ఈ ప్రాంతంలోని త్రిపురాసుర సంహారం చేసి మహాదేవుడు విశ్రాంతి తీసుకున్నట్టు భక్తులు నమ్ముతారు. ముంబై మహానగరం కూడా శివరాత్రి శోభ సంతరించుకుంది. బాబుల్‌నాథ్ మందిరానికి భక్తులు పోటెత్తారు. స్వామిని పుష్ప మాలలతో అలంకరించారు. పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించారు. నమశ్శివాయ నామస్మరణలతో బాబుల్‌నాథ్ మందిరం మారుమ్రోగింది.

**శివ నామస్మరణతో మార్మోగుతున్న ఆలయాలు**

మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా తెలుగు రాష్ట్రాల్లోని శివాలయాలు భక్తులతో కిటకిటలాడుతున్నాయి. తెల్లవారుజాము నుంచే భక్తులు పుణ్యస్నానాలు ఆచరించి శివాలయాలకు పోటెత్తారు. ఆదిదేవుడికి అర్చనలు, రుద్రాభిషేకాలు నిర్వహిస్తున్నారు.

ద్వాదశ జ్యోతిర్లింగాల్లో ఒకటైన శ్రీశైలం పుణ్యక్షేత్రం, శ్రీకాళహస్తిలోని వాయులింగేశ్వరుడి ఆలయంతో పాటు పంచారామ క్షేత్రాలైన అమరావతి, సామర్లకోట, ద్రాక్షారామం, పాలకొల్లు, భీమవరంలోని పరమశివుడి ఆలయాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి. దీంతో పాటు మురముళ్ల, పట్టిసీమలోని వీరేశ్వరస్వామి ఆలయం, కుండలేశ్వరంలోని కుండలేశ్వరస్వామి ఆలయం సహా ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా అన్ని శివాలయాలు శివ నామస్మరణతో మార్మోగుతున్నాయి.

తెలంగాణలో ప్రముఖ శైవక్షేత్రాలైన వేములవాడ రాజరాజేశ్వరస్వామి ఆలయం, కీసర రామలింగేశ్వర స్వామి ఆలయం, చెరువుగట్టు, కాళేశ్వరం ఆలయాలతో పాటు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న శివాలయాలకు భక్తుల పోటెత్తారు. శివ నామస్మరణతో ఆలయాలన్నీ మార్మోగుతున్నాయి.

## పవన్ కమిటీకి శ్వేతపత్రం ఎందుకు చూపించాలి?

రాజు పేర్కొన్నారు. అలాగే పార్లమెంటులో టీడీపీ ఎంపీలు చేసిన నిరసన ఏపీ ప్రజలను అవమానపరిచేలా ఉందని, పార్లమెంటులో ఎలా ప్రవర్తించాలో ఎంపీలకు చంద్రబాబు నేర్పాలని, ముఖ్యంగా చిత్తూరు ఎంపీ శివప్రసాద్ ప్రవర్తన బాధాకరం అని విష్ణుకుమార్‌రాజు పేర్కొన్నారు. అలాగే జగన్ పాదయాత్రపై ప్రజలు చర్చించుకోవడం లేదన్నారు. ఇక అసెంబ్లీలో మాట్లాడేందుకు నాకు సమయం ఇవ్వడం లేదని, అంతేగాక అష్టవంకర్లతో ఉన్న గదిని కేటాయించారని, ఈ విషయం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లినా ప్రయోజనం లేదని ఆయన వాపోయారు.

## త్రిపురలో అధికారం భాజపాదే

ఎమ్మెల్యేలే లేని ఈశాన్య రాష్ట్రాలు మణిపూర్, అసోంలలో అధికారంలోకి వచ్చామని చెప్పారు. ఇప్పుడు అదే తరహా విజయం త్రిపురలోనూ పునరావృతం కాబోతోందని అన్నారు. 25ఏళ్లుగా అధికారంలో ఉన్న వామపక్షపార్టీ ప్రతి ఇంటికీ మంచినీటి సరఫరా, విద్యుత్తు, వైద్యసదుపాయం, పరిశ్రమలు స్థాపించలేకపోయిందని విమర్శించారు. తక్కువ సమయంలోనే భాజపా పాలిత ప్రాంతాలు అభివృద్ధిపథంలో పరుగులిడుతుంటే.. సుదీర్ఘకాలం అధికారంలో ఉన్న సీపీఎం వల్ల రాష్ట్రం వెనుకబాటుతనానికి గురైందని దుయ్యబట్టారు. ప్రతి రోజూ అత్యాచారాలు, హత్యలతో దేశంలోనే అత్యధిక నేరాలు జరిగే రాష్ట్రాల్లో త్రిపురను ఒకటిగా మార్చారని మండిపడ్డారు.

భాజపాకు వస్తున్న స్పందన చూసి తట్టుకోలేక మా కార్యకర్తలపై దాడులకు తెగబడుతున్నారని ఆయన ఆరోపించారు. వాటిని ఎదుర్కొనేందుకు తమ కార్యకర్తలు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటారని, అధికారులు, పోలీసులు పక్షపాతం లేకుండా వ్యవహరించాలని కోరారు. వామపక్ష వ్యతిరేక ఓట్లను చీల్చేందుకు కాంగ్రెస్ పార్టీ కుట్ర పన్నుతోందని, వారి ఆటలు ఇక సాగవని హెచ్చరించారు.

భాజపా అధికారంలోకి వస్తే, తాము విడుదల చేసిన మేనిఫేస్టో ప్రకారం రాష్ట్రంలో సెజ్‌ల ఏర్పాటు, యువతకు చరవాణుల పంపిణీ వంటి కార్యక్రమాలు చేపడతామని హామీ ఇచ్చారు. 60మంది సభ్యులు గల త్రిపుర అసెంబ్లీకి ఈ నెల 18న ఎన్నికలు జరగనుండగా మిత్రపక్షం ఐపీఎఫ్‌టీతో కలిసి 51 స్థానాల్లో భాజపా పోటీ చేస్తోంది.

## మార్చి 15నుంచి అంతర్జాతీయ సర్వీసులకు పూర్తి సన్నద్ధం

అనంతరం.. రెండు వారాల్లో మిగతా అన్ని ఏర్పాట్లు పూర్తిచేసి.. మార్చి 15న ఏఏఐ, ఇమ్మిగ్రేషన్, కస్టమ్స్ విభాగాలన్ని కలిసి జాయింట్ డిక్లరేషన్‌ను ప్రకటించాలని నిర్ణయించారు.

తొలి అవకాశం ఎయిరిండియాకే..

గన్నవరం విమానాశ్రయం నుంచి అంతర్జాతీయ సర్వీసులను నడిపేందుకు తొలి అవకాశం ఎయిరిండియా సంస్థకే ఇవ్వనున్నారు. ఇప్పటికే ఎయిరిండియా ముంబయికి నడుపుతున్న సర్వీసును దుబాయ్ వరకూ పొడిగించనున్నట్టు ప్రకటించింది. ఈ నేపథ్యంలో తొలుత అదే విమానం ఇక్కడి నుంచి విదేశాలకు ఎగరనుంది. తొలుత దుబాయ్‌కు ముంబయి మీదుగా ఈ సర్వీసును నడపనున్నారు.

# ఓం నమః శివాయః

## - శివనామస్మరణతో మారు మ్రోగిన శివాలయాలు - ఆలయాలలో పోటెత్తిన భక్తజనసందోహం



గాజువాక: పారిశ్రామిక ప్రాంతంలోని శివాలయాలు శివనామస్మరణతో మారు మ్రోగాయి. మంగళవారం మహాశివరాత్రి సంధర్భంగా ఆలయాలలో తెల్లవారుజాము నుంచే భక్తులు బారులు తీరారు. శివునికి ప్రత్యేక పూజలను చేసారు. సింధియా,



మల్కాపురం, శ్రీహరిపురం, గాజువాక, గంట్యాడ, స్టీల్‌ప్లాంట్ కూర్మన్నపాలెం, అక్కిరెడ్డి పాలెం, అగనంపూడి, అప్పికొండ తదితర ప్రాంతాలలోని శివాలయాలలో భక్తజనసందోహంతో కిటకిటలాడింది. తెల్లవారుజామునుంచి శివునికి ప్రత్యేకపూజలు, పంచామృతాభిషేకాలను ఆలయ అర్చకులు ఆద్వర్యంలో వైభవంగా నిర్వహించారు. ఆలయాలను విధ్యుద్దీపాలతో సుందరంగా తీర్చిదిద్దారు.

**అప్పికొండలో..........** సుమారు 1400సం చరిత్ర గలిగిన అప్పికొండ శ్రీశ్రీశ్రీ సోమేశ్వరాలయంలో మహాశివరాత్రి సందర్భంగా ప్రత్యేక పూజలు, పంచామృతాభిషేకాలను దేవాదాయ ధర్మాదాయ ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. చుట్టుప్రక్కల భక్తులు వేలాదిగా తరలివచ్చి శివునికి ప్రత్యేకపూజలు నిర్వహించారు. పలు సాంస్కృతికి కార్యక్రమాలను నిర్వహించారు. భక్తులు సౌకర్యార్థం పలు స్వచ్ఛసంస్థలు ప్రసాదాల పంపిణీ, మజ్జిక పంపిణీ, మంచినీటి పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ మాట్లాడుతూ ప్రతీ ఏడాది ఆలయంలో శివరాత్రిని వైభవంగా నిర్వహిస్తామని అన్నారు. ఇక్కడ శివాలాయాన్ని దేవతలు నిర్మించారని ప్రసిద్ధి, దేశంలోనే అతిపురాతన మైన 3వ శివాలయంగా ప్రసిద్ధి, ఇక్కడ శివుని సోమేశ్వర నామంతో పిలుస్తారని, సోమేశ్వరస్వామి అంటే భక్తులకు ఎనలేని నమ్మకంమని, కోరిన కోర్కెలు నెరవేర్చే దేవుడిగా భక్తులకు ప్రగాడ విశ్వాశంమని, మిగిలిన ఆలయంలోకంటే ఇక్కడ భక్తులు అధిక సంఖ్యలో పూజలలో పాల్గొంటారని, ఆలయానికి కూత వేటులోనే సముద్రం వుండడం దీని ప్రత్యేకతని అన్నారు. అర్చకులు సి.హెచ్ నాగరాజు ఆద్వర్యంలో పూజలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కల్గకుండా అన్ని ఏర్పాట్లు చేసామని, అంతే కాకుండా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్త్ ఏర్పాటు చేసినట్లు ఆలయ కమిటీ ప్రతినిధులు ఎం. సోములు, కె.అప్పారావు, ఎం.తాతారావు, పి.కనకమ్మ, పి.నగేష్, కార్యనిర్వాహణాధికారి బి.ప్రసాద్ లు తెలిపారు.

**ఉక్కునగరంలో........** సెక్టర్-6లో ఉన్న శ్రీఉమారామలింగేశ్వరాలయంలో ఆలయ కమిటీ ఆద్వర్యంలో మహాశివరాత్రి వేడుకలను వైభవంగా నిర్వహించారు. తెల్లవారుజామునుంచే భక్తులు అధిక సంఖ్యలోపాల్గొని ప్రత్యేకపూజలు, పంచామృతాభిషేకాలు నిర్వహించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం జరగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆలయ కమిటీ తెలిపింది.

**ఉక్కు కర్మాగారంలో.........** విశాఖ స్టీల్ ప్లాంట్ ఫీల్డ్ మెషినరీ విభాంగ సమీఫంలోని శ్రీఉమారామలింగేశ్వరసామి ఆలయం ఎంతో పురాతనమైనది. సుమారు 50సం.క్రితం ఈ ఆలయాన్ని నిర్మించినట్లు స్థలపురాణం ద్వారా తెలుస్తుంది. సీతానగరానికి చెందిన వెంకటేశ్వర్లు, మొల్లి సత్యన్నారాయణ, సాధుబాబు, చిన్నయ్య దంపతులు ఈ ఆలయాన్ని ఏర్పాటు చేసినవారిలో ఉన్నట్లు తెలిపారు. అంతే కాకుండా గ్రామ పెద్దలు ఎల్లేటి రామారావు, పులిభులోకరెడ్డి, గొదేశిసత్యరావు, కర్రి అప్పన్నరెడ్డిలు ఆలయనిర్మాణానికి ఎంతో కృషి చేసినట్లు తెలిపారు. ప్రతీ మాసశివరాత్రి సందర్భంగా అన్నసమారాధన కార్యక్రమాలను నిర్వహిస్తున్న ఆలయ కమిటీ తెలిపింది.

**మల్కాపురంలో.......**ప్రకాష్‌నగర్‌లోని శ్రీ శివరామకృష్ణ ఆలయంలో మహాశివరాత్రి సంధర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు, పంచామృత అభిషేకాలు, రుద్రాభిషేకాలు వైభవంగా నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఆలయ కమిటీ ఆద్వర్యంలో భక్తులకు తీర్థప్రసాదాలను అందజేసారు. మల్కాపురం రెడ్డివీది రామాలయంలో శివునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**బి.సి.రోడ్డు........** గాజువాక బి.సి.రోడ్డులోని శ్రీశ్రీశ్రీ ఉమారామలింగేశ్వర ఆలయంలో ఆలయ కమిటీ ఆద్వర్యంలో మహాశివరాత్రి సందర్భంగా విషిష్టపూజలు, అభిషేకాలు, స్వామివారికి పల్లకీ సేవను వైభవంగా నిర్వహించారు. అనంతరం ఉపాద్యాయులు లంకా రాధాకృష్ణమూర్తి, దిరిసిన వెంకటరమణి లకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం పేదవారికి చీరలను పంపిణీ చేసారు. ఈ



కార్యక్రమంలో తుంపాల తాతారావు, కురాకులు శ్రీను, సుజాత, కందిశివ, దేవుపల్లి సితారాం, గూన శ్రీనివాసరావు, మద్ది శంకరరెడ్డి స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

**సింథియా........** జీవియంసీ 45వవార్డులోని సింథియా కాలనీలోని శివాలయంలో శివునికి ప్రత్యేక పూజలు, పంచామృతాభిషేకాలు, నిర్వహించారు. 47వ వార్డులోని గణపతినగర్‌లోని శివాలయంలో శివునికి, ఐఓసి సమీపంలోని చింతామణి గణపతి ఆలయంలోని శివునికి ప్రత్యేకపూజలు, పంచామృతాభిషేకాలు, రుద్రాభిషేకాలను నిర్వహించారు. ఆలయ ప్రధానార్చకుడు ఉమామహేశ్వర్ సమక్షంలో ఈ పూజలను నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.

# శివనామ స్మరణతో మార్మోగిన శివాలయం



అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం పంపాతీరం బంగారు కోనేరు నందు ఉన్న గంగా సమేత భూలోకేశ్వర దేవాలయం మంగళవారం చతుర్దశి మహాశివరాత్రి రాత్రి సందర్భంగా శివాలయం ఆవరణలో తెల్లవారుజామునుండి భక్తులతో కిటకిటలాడుతూ శివనామ సమరణతో మార్మోగింది.విద్యుద్దీప కాంతుల్లో శివాలయం దేదీప్యమానంగా వెలిగింది.వేడుకల్లో భాగంగా మంగళ వాయిద్యాలతో దీపారాధన, గణపతి పూజా స్వస్తి పుణ్యహవచనం, దీక్షా వస్త్రధారణ నిర్వహించారు.

## శివనామస్మరణతో మార్మోగిన శైవక్షేత్రాలు

రావులపాలెం : సృష్టిస్తితి లయ కారకుడు పరమేశ్వరుడు, భోళా శంకరుడు, పరమ శివునికి అత్యంత ప్రీతికరమైన మహా శివరాత్రి. మహాశివరాత్రి రోజున శివాలయాన్ని సందర్శించినా, శివనామస్మరణం చేసినా సర్వ పాపాలు తొలగిపోయి సుఖసంతోషాలతో, సిరి సంపదలతో తులతూగుతారని ప్రతీతి. అటువటి మహా పర్వదినం మహాశివరాత్రి. మహాశివరాత్రి పర్వ దినాన్ని పురస్కరిచుకుని మంగళవారం మండలంలో అన్ని శైవక్షేత్రాలు శివనామస్మరణతో మార్మోగాయి. రావులపాలెం, రావులపాడు, ఊబలంక, కొమరాజులంక, ఈతకోట, గోపాలపురం, దేవరపల్లి, పొడగట్లపల్లి, లక్ష్మీపోలవరం శివాలయాల్లో తెల్లవారుఝాము నుండి విశేష సంఖ్యలో భక్తులు ఆలయానికి చేరుకొని ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించుకొని మొక్కులు తీర్చుకున్నారు. మహాశివరాత్రి రోజున శివాలయంలో దీపం వెలిగించినా జన్మసార్థకం అవుతుందని శివ పురాణాల్లో చెప్పడంతో భక్తులు శివాలయాల్లో లక్ష దీపారాధనలో పాల్గొని దీపాలు వెలిగించుకున్నారు.

# రత్నగిరిపై భక్తుల ఫిర్యాదుతో వ్రతపురోహితునిపై చర్యలు

అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి దేవస్థానం లో సత్యదేవుని కొలువై కోరిన కోర్కెలు తీర్చే సత్యదేవుడు వ్రత మాచరిస్తే కోరిన కోర్కెలు తీరుతాయని భక్తులు ఎంతో భక్తి శ్రద్ధలతో వ్రత మాచరిస్తారు అయితే ఇందులో భాగంగా వ్రత మాచరించిన అనంతరం భక్తుల వద్ద నుండి వ్రత పురోహితులు డబ్బులు వసూలు చేయడం పై భక్తులు తీవ్ర అసహనానికి గురవుతూ మంగళవారం ఉదయం వ్రత మాచరించిన నెల్లూరు జిల్లా నాయుడు పేటకు చెందిన కె.పరమశివయ్య మరియు అశోక్ బాబు గ్రేడ్ 2కు చెందిన వ్రత పురోహితుడు కర్రి విశ్వనాదం భాద్యతరహిత్యముగా భక్తులు నుండి 500 రూపాయలు నుండి 1000 రూపాయలు వరకు డబ్బులు యాచించుట పై ఇచ్చిన పిర్యాదు మేరకు క్రమశిక్షణ చర్యగా అతనిని తాత్కాలికముగా వ్రత విదుల నుండి దూరముగా ఉంచి సంజాయిషి కోరుతూ ఉత్తర్వులు జారీ చేశారు.

అలాగే 1500 రూపాయల వ్రత పురోహితులకు సంబంధించిన వ్రత పురోహితులు బ్యాచ్ హెడ్ అయిన నాగాభట్ల కామేశ్వరశర్మ స్పెషల్ గ్రేడ్ వ్రత పురోహితులు ను కూడా వివరణ కోరారు

# శంభో శివశంభో నామస్మరణతో మారుమోగిన శైవక్షేత్రాలు

## కిటకిటలాడిన భక్తులతో సబ్బవరం శివాలయాలు



సబ్బవరం: సబ్బవరం మండలంలోని శంభో శివశంభో నామస్మరణతో పలు శైవ క్షేత్రాలు మారుమోగాయి. మహా శివరాత్రి పర్వదినం పురస్కరించుకుని సబ్బవరం శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. సబ్బవరంలోని ఈశ్వరాలయంలోని, దేవీపురంలో శివాలయం ప్రభాకర్ ఆధ్వర్యంలో గొర్లివానిపాలెం లోని ఉమారామలింగేశ్వర కోదండ సీతారామాలయంలో ఆలయ ధర్మకర్త గొర్లి అచ్చంనాయుడు ఆధ్వర్యంలో లింగాలు తిరుగుడులోని స్వయంభూ శ్రీ సోమలింగేశ్వర ఆలయంలో, పెదనాయుడుపాలలెంలోని మల్లి ఖార్జునస్వామి ఆలయంలో, వంగలిలోని స్వయంభూ భీమలింగేశ్వర ఆలయంలోని, ఇరువాడలోని భీమలింగేశ్వర ఆలయంలోని శివరాత్రి పురస్క రించుకుని ఉదయం 5 గంటలు నుంచి భక్తులు గోత్ర నామాలతో, అభిషేకాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గొర్లివాని పాలెంలోని ఉమారామ లింగేశ్వరస్వామి ఆలయంలో సాయంత్రం 4 గంటలకు మహాశివునికి బిల్వార్చన, పుష్పార్చన, అలంకరణ జరిగాయి. రాత్రి 8.30 గంటలకు శ్రీ ఉమా మహేశ్వర రామ లింగేశ్వరస్వామి లక్ష్మీసత్య నారాయణమూర్తికి 41వ కల్యాణ వార్షికోత్సవం ఆలయం ధర్మకర్త గొర్లి అచ్చంనాయుడు దంపతులు పట్టు వస్త్రాలు సమర్పించి ఘనంగా కల్యాణం జరిగింది. లింగాల తిరుగుడులోని సోమ లింగేశ్వరస్వామి ఆలయంలో శివరాత్రిలో భాగంగా రాత్రి 7గంటలకు కోటి దీపార్చన కార్యక్రమం పెందుర్తి ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి దంపతులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధ్యాత్మిక భావం అలవర్చుకోవాలని ప్రజలను కోరారు. రాత్రి 10 గంటల నుంచి శివునికి రుద్రాభిషేకాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ రాజుకోటి, మండల పార్టీ అధ్యక్షుడు మిడతాడ మహలక్ష్మినాయుడు, కొటాన అప్పారావు, దొడ్డి ప్రకాష్, శరగడం శంకరరావు, బుచ్చిరాజు, గండి దేముడు మరియు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# మహాశివరాత్రి సందర్భంగా శత సహస్ర కలశాభిషేకం

భీమునిపట్నం : మహాశివరాత్రి సందర్భంగా భీమిలి గోస్తనీ సాగర సంగమం తీరాన మహాశివరాత్రి సందర్భంగా శత సహస్ర కలశాభిషేకం గణంగా నిర్వహిస్తున్నారు. ఇక్కడ ఏర్పాటు చేసిన శివుని విగ్రహనికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, హోమాలు జరుపుతున్నామని జ్యోతిష్యశ్రీ గాయత్రీ ఉపాసకులు సుసరాపు కామేశ్వర మాధవ శాస్త్రి చెప్పారు. ఉదయం10గంటకు విఘ్నే శ్వరుని పూజతో ప్రారంభమై రేపు సాయంత్రం మంగళహారతితో ముగియనున్న ట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో గోపూజ,భూశుద్ది,భగవత్ పుణ్యవచన,అఖండ దీపారాధన, పంచగవ్య ప్రాశనతదితరు కార్యక్రమాలు జరుగుతున్నట్లు తెలిపారు. సాయంత్రం శత సహస్ర పూర్ణ కలశా భిషేకములు, పంచామృత అభిషేకములు జరుతాయని చెప్పారు.రాత్రి 10గంటల 11నిముషా లకు వల్మీక మృత్తికతో తయారు చేసిన మహా కైలాం ్ ప్రస్థారంనకు 144 ద్రవ్యాలతో చేసినవి, రాత్రి 12 గంటల11నిముషాలకు లింగోద్భవ సమయమందు స్వామి వారికి స్వేతతండులతో అభిషేకములు జరపబడునని చెప్పారు.

సుసరాపు కిరణ్ శర్మ ,బ్రహ్మశ్రీ రామాయణం పవన్ కుమార్ శర్మ ,వేద పండితులు చే ఈ కార్యక్రమం నిర్వహించునని ఆయన చెప్పారు.

ఇంకా ఈ కార్యక్రమంలో నర్సింగ్ శివ స్వామి,వెంకట్ శివస్వామి,అప్పలరాజు శివస్వాములు తదితరులు పాల్గొన్నారు.

### బోగాపురంలో నిర్మించనున్న అంతర్జాయ విమానాశ్రయానికి

# శ్రీ సింహద్రి అప్పన్న పేరును నామకరణం చేయాలి

మాధవధార : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా బోగాపురంలో నిర్మించనున్న అంతర్జాయ విమానాశ్రయానికి శ్రీ సింహద్రి అప్పన్న పేరును నామకరణం చేయ్యాలని కోరుతూ మాధవధారలో గల గాయిత్రీ విద్యా మందిర్ స్కూల్ విద్యార్దులు మాధవధార మెట్ల మార్గం గుండా సింహచలంలో కొలువై ఉన్న సింహద్రి అప్పన్నను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపాల్ టివిఎస్. ధర్మరావు మాట్లాడుతూ ఉత్తరాంధ్ర అభివృద్ది చెందాలంటే బోగాపురం ఎయిర్ పోర్టుకు సింహద్రి అప్పన్న పేరును నామకరణం చేయా లని కోరారు. మహశివరాత్రి సందర్భంగా ప్రతి యేటా ఇటువంటి కార్యక్రమాలను నిర్వహించ నున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఉపాధ్యాయులు శ్రీదేవి, విజయలక్ష్మి, సంధ్య తదితరులు పాల్గొన్నారు.




గాయిత్రీ విద్యామందిర్ నుండి బయలు దేరుతున్న విద్యార్ధిని, విద్యార్థులు

# కంప్యూటర్ శిక్షణ తీసుకున్న విద్యార్థినిలకు సర్టిఫికేట్స్ పంపిణీ



భీమునిపట్నం : కలిగొట్ల స్నిగ్ధ శ్రీదేవి ఫౌండేషన్ ఆద్వర్యం లో స్థానిక చిన్నబజార్, డచ్ రోడ్డు వద్ద నిర్వహించిన ఉచిత కంప్యూటర్ శిక్షణా శిబిరం రెండు మాసములు నిర్వహించామని కలిగొట్ల స్నిగ్ధ శ్రీదేవి ఫౌండేషన్ చైర్మన్ కలిగొట్ల శ్రీరామ చంద్రమూర్తి చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ శిక్షణ లో సుమారు ముప్పయి ఐదు మంది విద్యార్థినిలు భీమిలి చుట్టు ప్రక్కన వున్న గ్రామాల నుండి వచ్చి కంప్యూటర్ శిక్షణ తీసుకున్నారని వారికి ఉపాధి కలిప్పించి నందుకు ఎంతో సంతోషం గా వున్నాదని వారిని మా ఫౌండేషన్ తరుపున అభినందిస్తూ న్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో విశాఖ పోర్ట్ ట్రస్ట్ రిటైడ్ చీఫ్ ఇంజినేర్ పి.వి.మురళీమోహన్ రావు విద్యార్థినిలకు సర్టిఫికేట్స్ అందజేసారు. అలాగే ఆదివారం నిర్వ హించిన కంటి వైద్య శిభిరం లో చూపించు కున్న వారికి కలిగొట్ల స్నిగ్ధ శ్రీదేవి ఫౌండేషన్ వారు కంటి అద్దాలును కూడా పంపిణి చేశారు. ఇందులో పౌండేషన్ డైరెక్టరులు కె.ఎస్.ఎన్ మూర్తి.శ్రీనివాసరావు, బానోజిరావు, చంద్రశేఖర్, కంప్యూటర్ ట్రైనర్ కృష్ణ, ప్రసాదరావు, పూడికల లక్ష్మీనారాయణ, మొకర. శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం రాష్ట్ర కమిటీకి జిల్లా నుంచి ఆరుగురు ఎన్నిక



సి.హెచ్.నరసింగరావు



కె.లోకనాథం



ఎం.వి.ఎస్.శర్మ



డా.బి.గంగారావు



కె.సురేంద్ర



బి.ప్రభావతి


విశాఖపట్నం : సిపిఎం రాష్ట్ర కమిటీకి విశాఖ జిల్లా చెందిన ఆరుగురు నాయకులు ఎన్నికయ్యారు. వీరిలో సిపిఎం జిల్లా మాజీ కార్యదర్శులు ఎంవిఎస్.శర్మ, సిహెచ్.నర్సింగరావు రాష్ట్ర కార్య దర్శివర్గ సభ్యులుగా తిరిగి ఎన్నికయ్యారు. రాష్ట్ర కమిటీ సభ్యులుగా సిపిఎం జిల్లా కార్యదర్శి కె.లోకనాథం, అరకు డివిజన్ కార్యదర్శి కిల్లో సురేంద్ర, గ్రేటర్ విశాఖ నగర కార్యదర్శి డాక్టర్ బి.గంగారావు తిరిగి ఎన్నిక కాగా, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బి.ప్రభావతి కొత్తగా రాష్ట్ర కమిటీకి ఎన్నికయ్యారు. ఈ నెల 10, 11, 12 తేదీల్లో భీమవరంలో జరిగిన రాష్ట్ర మహాసభల్లో ఈ ఎన్నిక జరిగింది.

# ఘనంగా వెంకుపాలెం లక్ష్మణమ్మ తీర్ధం



అనకాపల్లి : మండలంలో వెంకుపాలెం గ్రామంలో పాలమర శెట్టి అప్పలస్వామి నాయుడు ఆధ్వర్యంలో మంగళవారం లక్ష్మ ణమ్మ తీర్ధం ఘనంగ నిర్వహిం చారు. ఈ తీర్ధం ప్రతీ సంవత్సరం మహాశివరాత్రి పర్వదినాన్న జరుపు కోవడం విశేషం. ఈ సంద ర్భంగా ఉద యం నుంచి గ్రామప్రజలు, చుట్టు ప్రక్కల ప్రాంతాల వారు, అధిక సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించారు. ఆలయం వద్ద తప్పెడ గుళ్ళు, కోలా టాలు, పలు సాంస్కృతిక కార్య క్రమాలు ఏర్పాటు చేసారు. అనంతరం రూరల్ జిల్లా స్దాయి క్రికెట్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆడారి అనురాధ, ఎంపిటీసీ రాపేటి రాము, ఆడారి సూరి అప్పారావు, రాపేటి నాగేశ్వరరావు, స్కూల్ కమిటీ చైర్మన్ బుద్ద మహేష్, తులసీ అప్పారావు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# శ్రీ కాశ్యప్ డిగ్రీ కళాశాల విద్యార్థినీ, విద్యార్థుల వీడ్కోలు వార్షికోత్సవం



విశాఖపట్నం: రామాటాకీస్ దరి శ్రీ కాశ్యప్ డిగ్రీ కళాశాల విద్యార్థినీ, విద్యార్థులు మంగళవారం సిరిపురం దరి వుడా చిల్డ్రన్ థియేటర్లలో వారి వీడ్కోలు వార్షికోత్సవము చాలా ఉత్సాహంగా, ఘనంగా జరుపుకున్నారు. కళాశాల విద్యార్థినులు భావన, నీలిమ, శీతల్ వేడుకలను ఆరంభించగా కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ టిఆర్యస్ వర్మ, డైరక్టర్స్ యస్.నారాయణమూర్తి, పి.సత్యన్నారాయణ, అకడమిక్ కో ఆర్డినేటర్ కె.వెంకటేశ్వరరావు, ప్రిన్సిపాల్ డి.శ్రీనివాసరావు, వేదిక వద్ద జ్యోతిని వెలిగించి, వార్షికోత్సవ వేడుకలను ప్రారం భించారు. కళాశాల సెక్రటరీ మరియు కరస్పాండెంట్ టిఆర్యస్.వర్మ మాట్లాడుతూ యువత ఉజ్వల భవిష్యత్తుకు పాటించవలసిన ముఖ్యాంశాలను వివరించారు. దీనిలో భాగంగా చదువుతో పాటు ఏ రంగంలో అయినా రాణించే స్ఫూర్తిని తమ కళాశాల అధ్యాపకులు ఏ విధంగా అందిస్తారో వివరించారు. కళాశాల డైరక్టర్ యస్.నారాయణమూర్తి మాట్లాడుతూ సహనం, తెలివితేటలు, నాయకత్వం, నైపుణ్యం నేటి విద్యార్థుల సొంతం అని కొనియాడారు.

కళాశాల ప్రిన్సిపాల్ డి.శ్రీనివాసరావు మాట్లాడుతూ యువత తలుచుకుంటే ఏదైన సాధ్యమేనని నేటి కాలం యువత నిరూపి స్తున్నారు. సమయస్ఫూర్తిని అలవరుచుకుంటే భవిష్యత్తులో ఇంక ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చని తృతీయ సంవత్సరం విద్యా ర్థులకు తెలియజేశారు. అనంతరం కళాశాల విద్యార్థిని, విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు, పాటలు, నాటకాలు, జానపద నృత్యాలు ఎంతగానో అలరించాయి. కార్యక్రమంలో భాగంగా చదువులో, ఎన్ఎస్-ఎస్లో, అఒన్తంతర కళాశాల పోటీలలో ప్రతిభ చూపిన విద్యార్థిని, విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో తల్లిదండ్రులు, అధ్యాపకులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

### శివరాత్రి సందర్భంగా చీరల పంపిణీ

కంచరపాలెం : మహా శివరాత్రి ని పురస్కరించుకుని జివిఎంసి 40 వార్డు పరిది సాయి నగర్ వద్ద నున్న హెల్పింగ్ హేండ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు . కార్యక్రమంలో పాల్గున్న టిడిపి 40 వ వార్డు ప్రధాన కార్యదర్శి సదరం జ్ఞానేష్ వికలాంగులకు దస్తులు అందజేశారు . కార్యక్రమంలో ట్రస్టు పౌన్డర్ కర్రి శేష గిరిరావు కొలని అశోషియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

### ఆదాయపు పన్నులు చెల్లింపులుపై అవగాహనా సదస్సు

భీమునిపట్నం : చిట్టి వలస కల్యాణ మండంపం లో వర్తక సంఘం అధక్షులు దుర్గా మురళి ఆద్వర్యంలో జరిగిన సమావేశానికి ముఖ్య అతిగా ఇన్ కంటాక్స్ ప్రిన్సి పల్ కమిషనర్ పి.ఓం కారేశ్వర్, సహాయక కమిషనర్ ఎం.కె. సోది హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ వ్యాపారులకు నేలకు ఇరవయ్య వేలు పైబడి ఆదాయం వుంటే పన్ను చెల్లించాలని, రిటర్నులు కూడా దాఖలు చెయాలని అన్నారు.ఆ విధంగా తమ ఆదాయాన్ని చూపించకపోతే తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. నోటులు మార్పిడి సమయం లో భీమిలి తగరపువలస పరిధి లో గల బ్యాంకు లలో పది లక్షల రూపాయులు డిపాజిట్ చేసిన వారు ఆ ఆదాయం ఎలా వచ్చిందో అన్న విషయాన్ని తెలపాలన్నారు.ఆ సమయం లో సుమారు రెండు వేలమంది ఉన్నారని వారికీ ఇటీవల నోటిసులు జారీ చేసామని అన్నారు .ప్రతీ ఒక్కరికి ఒక పాన్ కార్డు వుండా లని రెండు వుంటే చర్యలు తీసుకుంటామని హెచ్చ రించారు. ఇన్ కంటాక్స్లకు సంభందించి పిర్యాదులు ఇవ్వడానికి గ్రీవెన్స్ ఏర్పాటు చేసామని,ఎవరైనా పిర్యాదులు చేయవచ్చిన అన్నారు.ఈ సమావేశం లో వర్తక సంఘం అద్యక్షులు దుర్గా.మురళి, ప్రతి నిధులు మణికంట నాగరాజు, దుర్గా. శేఖర్,చందు, గుగ్గిళ్ళ పార్వతీశం, రామకృష్ణ కృష్ణ శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

### తాడి పరమ శివునికి ప్రత్యేక పూజలు

పరవాడ: తాడి పరమశివునికి గ్రామప్రజలు మంళవారము వేకువజామునుండే ప్రత్యేకపూజలునిర్వహించారు. నీలబాబు, కొమటి అచ్చిబాబు శివునికి ప్రత్యేకపూజలు, అభిషేకాలు నిర్వహించారు.


**ఈస్ట్ కోస్ట్ రైల్వే**

**సిగ్నలింగ్ & టెలికామ్యునికేషన్స్ పని**

(1) ఇ-టెండరు ప్రకటన సంఖ్య. ST-C-VSKP-KK-SHIFT-OT-76, తేదీ: 06.02.2018.

**పని పేరు:** ఈస్ట్ కోస్ట్ రైల్వే వాల్తేరు డివిజన్‌లోని కె.కె. లైన్లు డబ్లింగ్‌నకు సంబంధించి ఫెసిలిటేటింగ్ సివిల్ ఇంజనీరింగ్ పని కొరకు కొత్తవలస-కిరండుల్ మార్గంలో పలిబా (PBV) -మచకుండ్ రోడ్ (MKRD), భేజా (BHJA) -అరకు (ARK) మరియు శృంగవరపుకోట (SUP)-బొడ్డవర (BDVR) సెక్షన్ నందు ఇన్‌ఫ్రింజింగ్ సిగ్నలింగ్ & టెలికమ్యూనికేషన్స్ గేర్లు మరియు కేబుల్స్ షిఫ్టింగ్.

**సుమారు పని విలువ:** ₹49,37,608/-, బయానా: ₹ 98,760/-, టెండరు డాక్యుమెంట్ ఖరీదు: ₹ 3,000/-, పని పూర్తి చేయు కాలం: 03 నెలలు.

(2) ఇ-టెండరు ప్రకటన సంఖ్య. ST-C-VSKP-KR-SHIFT-OT-77, తేదీ: 06.02.2018.

**పని పేరు:** ఈస్ట్ కోస్ట్ రైల్వే వాల్తేరు డివిజన్‌లోని కె.ఆర్.లైన్లు డబ్లింగ్‌నకు సంబంధించి ఫెసిలిటేటింగ్ సివిల్ ఇంజనీరింగ్ పని కొరకు కోరాపుట్-రాయగడ మార్గంలో లక్ష్మీపూర్ (LKMR) టికిరి (TKRI) సెక్షన్ నందు ఇన్‌ఫ్రింజింగ్ సిగ్నలింగ్ & టెలికమ్యూనికేషన్స్ గేర్లు మరియు కేబుల్స్ షిఫ్టింగ్.

**సుమారు పని విలువ:** ₹47,88,763/-, బయానా: ₹ 95,780/-, టెండరు డాక్యుమెంట్ ఖరీదు: ₹ 3,000/-, పని పూర్తి చేయు కాలం: 03 నెలలు.

**టెండరు ముగింపు తేదీ & సమయం:** (అన్ని టెండర్లు కొరకు): 07.03.2018న 1200 గంటలకు

ఇందుకు సంబంధించి మాన్యువల్ ఆఫర్లు ఇ-టెండర్లకు సంబంధించి పోస్టు / కొరియర్ / ఫ్యాక్స్ లేదా స్వయంగా తమ సంస్థ లెటర్ హెడ్స్ పైన, సకాలంలో అందునట్లు పంపినప్పటికి అంగీకరించబడవు. అట్టి అన్ని మాన్యువల్ ఆఫర్లు చెల్లుబాటు కానివిగా పరిగణించవడతాయి మరియు ఎలాంటి పరిశీలన లేకుండానే తిరస్కరించబడతాయి.

పై ఇ-టెండరుకు సంబంధించిన పూర్తి సమాచారం ఇ-టెండరు డాక్యుమెంట్లతో పాటు http://www.ireps.gov.in వెబ్‌సైట్ నందు లభిస్తాయి.

సూచన: విశ్వసనీయ టెండరుదారులు ఈ టెండరుకు సంబంధించి ఏదైన మార్పులు/ సవరణలు కోసం టెండరు ముగింపు తేదీకి 15 రోజులు ముందుగా ఈ టెండరును మరొకసారి చూడవలసినదిగా సలహానీయటమైనది.

డిప్యూటీ చీఫ్ సిగ్నల్ & టెలికాం ఇంజనీరు (కన్‌స్ట్రక్షన్), విశాఖపట్నం

PR-194/CA/17-18


# అనకాపల్లిలో టాక్ ఆఫ్ ది న్యూస్‌గా మారిన తహశీల్దార్ జన్మదిన వేడుకలు

- ముఖ్య అతిధిగా హాజరైన ఆర్డీవో
- జన్మదిన వేడుకలకు వేదికగా మారిన ఆర్అండ్‌బి బంగ్లా
- తహశీల్దార్‌తోసహా సిబ్బంది మొత్తం విధులకు డుమ్మా
- మూతపడ్డ తహశీల్దార్ కార్యాలయం
- నిరాశగా వెనుతిరిగిన ప్రజలు
- పట్టించుకోని ఆర్డీవో



మూతపడ్డ తహశీల్దార్ కార్యాలయం



ఆర్ అండ్ బీ బంగ్లాలో జన్మదిన వేడుకలు జరుపుకుంటున్న దృశ్యం

అనకాపల్లి : సోమవారం అన్ని తహశీల్దార్ కార్యాలయాలు అనేక సమస్యలతో ప్రజలతో కిటకిటలాడుతాయి. కాని అనకాపల్లి తహశీల్దార్ కార్యాలయం మాత్రం మూతపడి ఉంది. ఈరోజు ఏదైనా శెలవా ? అంటూ కార్యాలయానికి వచ్చిన ప్రజలు అక్కడ వాకబు చేయడం కనిపించింది. ఎటువంటి సెలవు లేకుండానే ఎందుకు మూతపడి ఉందా అంటూ ఆశ్చర్యపడుతూ వెనుతిరిగిన వారు కొంతమంది అయితే వేచి చూసేవారు కొందరున్నారు అక్కడ. ఇంతకీ విషయం ఏంటంటే స్థానిక తహశీల్దార్ సోమవారం తన జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఇందుకోసం కార్యాలయానికి అనధికార సెలవును ప్రకటించారు. స్థానిక ఆర్అండ్‌బీ బంగ్లాలో తహశీల్దార్ జన్మదినోత్సవాన్ని రెవెన్యూ సిబ్బంది అంగరంగ వైభవంగా జరిపారు. ఈ జన్మదిన వేడుకలకు ముఖ్య అతిధిగా ఆర్డీవో పాల్గొన్నారు. తహశీల్దార్‌తో పాటు కార్యాలయ సిబ్బంది యావత్తు విధులకు డుమ్మా కొట్టారు. కార్యాలయ సిబ్బందితో పాటు మండలంలోని వీఆర్వోలు అంతా అయ్య జన్మదిన వేడుకలలో పాలు పంచుకున్నారు. ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించుకోవడానికి డిప్యూటీ తహశీల్దార్ గారు తన శక్తి వంచన లేకుండా కలెక్షన్లకు సైతం శ్రీకారం చుట్టారని గుప్పుమంటుంది. వీఆర్వోలను సైతం ఈ డీటీ గారు వదలలేదని తెలిసింది. ఇప్పటికే అవినీతి కార్యకలాపాలు ఎక్కువగా జరుగుతున్నాయని ప్రజలు అనుకుంటున్న తరుణంలో సోమవారంను ఏకంగా అనధికార సెలవుగా ప్రకటించిన వైనం పట్టణంలో టాక్ అప్ ది న్యూస్‌గా మారింది. జన్మదిన వేడుకలను జరుపుకోవాలంటే ఏ సాయంత్రమో జరుపుకోవచ్చు. లేదా లంచ్ అవర్‌లో కార్యాలయంలోనే జరుపుకోవడం తప్పేమీ కాదు. కాని ఒకప్రభుత్వ అతిధి గృహంలో డ్యూటీలో ఉంటూ వేడుకలు జరుపుకోవడం, ప్రజాసమస్యలు విస్మరించడం పట్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని మారుమూల ప్రాంతాల నుంచి వివిధ సమస్యలపై వచ్చే ప్రజలతో ప్రతి సోమవారం ఈ కార్యాలయం కిటకిటలాడుతుంది. కాని ఒక బాధ్యత కల అధికారి ఈ విధంగా ప్రవర్తించడం సరికాదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# విజయభాను

## సంపాదకీయం

# వ్యూహాత్మక రాజకీయం

అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మద్దతుతో సౌదీ అరేబియా ఖతర్‌ను ఏకాకిని చేసి దెబ్బకొట్టాలని ప్రయత్నిస్తున్నది. ఈ అన్ని దేశాలతో భారత్ సత్సంబంధాల కోసం ప్రయత్నిస్తున్నది. భారత్‌కు అరబ్ దేశాలతో ఎగుమతులు 50 బిలియన్ డాలర్లు కాగా, దిగుమతులు 71 బిలియన్ మేర ఉన్నాయి. అరబ్ దేశాలలో 90 లక్షల మంది ప్రవాసులు ఉన్నారు. వీరి నుంచి భారత్‌కు 38 బిలియన్ డాలర్ల మేర విదేశీ మారకం లభిస్తున్నది. అందువల్ల పశ్చిమాసియాతో సంబంధాలలో వీలైనంత సమతూకాన్ని పాటించక తప్పదు. ఆరు నెలల కిందట ఇజ్రాయెల్ వెళ్ళి చరిత్ర సృష్టించిన ప్రధాని నరేంద్ర మోదీ ఇప్పుడు మూడు దేశాల పశ్చిమాసియా పర్యటనలో భాగంగా పాలస్తీనాను కూడా సందర్శించి సమతూకం పాటించినట్టు చాటుకోగలిగారు. ఇజ్రాయెల్- పాలస్తీనా వివాదం ఎట్లా ఉన్నా, పశ్చిమాసియాకు మొదటి నుంచి భారత విదేశాంగ విధానంలో ప్రాధాన్యం ఉంటున్నది. పాలస్తీనా సందర్శన మొక్కుబడిగా సాగించింది కాగా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, ఒమన్ దేశాల పర్యటన వాణిజ్య దృష్టితో సాగింది. ఇటీవలి కాలంలో భారత విదేశాంగ విధానం అమెరికా వైపు మొగ్గుతున్నది. బీజేపీ అధికారంలో ఉంటే ఈ మొగ్గు మరింతగా ఉంటుంది. ఈ పర్యటనలో భాగంగా మోదీ ఈ విధానపరమైన మార్పును స్పష్టం చేశారు. మోదీ ఎప్పటి మాదిరిగా ఇజ్రాయెల్‌కు వ్యతిరేకంగా పాలస్తీనాకు మద్దతుగా మాట్లాడలేదు. మోదీ ప్రసంగంలోని దౌత్య పరిభాషలో స్పష్టమైన మార్పు చోటు చేసుకున్నది. వెస్ట్ బ్యాంక్, గజా స్ట్రిప్ అనే రెండు ముక్కలను పాలస్తీనా దేశంగా ప్రకటించాలనే ప్రయత్నాలకు భిన్నంగా సమైక్య, మనగలిగే పాలస్తీనా దేశం ఉండాలనేది భారత్ విధానం. కానీ మోదీ తన ప్రసంగంలో ఈ పదాలు వాడకపోడం భారత్ విధానంలో వచ్చిన మార్పుకు సూచనగా పరిశీలకులు భావిస్తున్నారు. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ ఏడు అతి చిన్న రాచరిక రాజ్యాల సమాఖ్య. ఇందులో ప్రధానమైన అబూధబీ, దుబాయిలను సందర్శించిన మోదీ ఆ తరువాత గల్ఫ్ ప్రాంతంలో కీలకమైన ఒమన్‌కు కూడా సందర్శించి ఆ దేశంతో ఎనిమిది ఒప్పందాలు కుదుర్చుకున్నారు. ప్రధాని మోదీ పాలస్తీనా పర్యటన ద్వారా ఇజ్రాయెల్ వ్యతిరేక చర్యకు పాల్పడినట్టు పైకి కనిపించవచ్చు. కానీ వాస్తవ పరిస్థితి భిన్నంగా ఉన్నది. పశ్చిమాసియా రాజకీయాలలో అమెరికా అనుకూల దేశాలు అనుసరిస్తున్న విచిత్ర విధానమిది. ప్రచ్ఛన్న యుద్ధ కాలం నుంచి పశ్చిమాసియా అమెరికా అనుకూల, వ్యతిరేక దేశాలుగా విడిపోయి ఉంటున్నది. ప్రచ్ఛన్న యుద్ధ కాలంలో ఇరాక్, లిబియా వంటి దేశాలు అరబ్ జాతీయవాద భావజాలంతో, స్థిరమైన ఆర్థిక వ్యవస్థలతో, సోవియెట్ మద్దతుతో అమెరికా వ్యతిరేక పాత్రను పోషించాయి. భారత్ వర్ధమాన దేశంగా రెండు శిబిరాలతో సత్సంబంధాలను నెలకొల్పుకొని, అలీన విధానాన్ని పాటించింది. అయితే ఐక్యరాజ్యసమితిలో, బయటా సోవియెట్ శిబిరంతో సన్నిహితంగా ఉండేది. సోవియట్ యూనియన్ కుప్పకూలిన నేపథ్యంలో, అమెరికా ఈ దేశాలను ఛిద్రం చేసింది. సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, కువైట్ వంటి దేశాలలోని రాచరిక వ్యవస్థలు అమెరికా శిబిరంలో ఉన్నాయి. ఇవి ప్రత్యక్షంగా, పరోక్షంగా అమెరికా- ఇజ్రాయెల్ కూటమికి మద్దతు ఇస్తున్నాయి. కానీ అరబ్బు ప్రజల మనోభావాలు అమెరికా- ఇజ్రాయెల్‌కు వ్యతిరేకంగా ఉండటం వల్ల పైకి పాలస్తీనా అనుకూల ప్రకటనలు జారీ చేస్తుంటాయి. భారత్ ఈ అరబ్బు రాచరికాలతో సాన్నిహిత్యాన్ని పెంచుకునే క్రమంలోనే, మోదీ పశ్చిమాసియా పర్యటన సాగింది. ఇప్పుడు పాలస్తీనా ప్రాంతాలుగా ఉన్న వెస్ట్‌బ్యాంక్, గజా స్ట్రిప్‌లలో పరిస్థితి కూడా గమనార్హమైనది. వెస్ట్‌బ్యాంక్‌లో అధికారంలో ఉన్న ఫతా వర్గం పైకి ఇజ్రాయెల్‌ను వ్యతిరేకిస్తున్నట్టు కనిపిస్తుంది. కానీ అమెరికాకు అనుకూలంగానే వ్యవహరిస్తుంది. గజా స్ట్రిప్‌లో పట్టు కలిగిన హమాస్ వర్గం మాత్రం ఇజ్రాయెల్‌కు వ్యతిరేకమైనది. అందువల్ల హమాస్ వర్గాన్ని కట్టడి చేస్తూ, వెస్ట్‌బ్యాంక్‌లోని ఫతాతో ఒప్పందం కుదుర్చుకోవాలని అమెరికా- ఇజ్రాయెల్ కూటమి భావిస్తున్నది. మోదీ వెస్ట్‌బ్యాంక్ సందర్శించడం అంటే, ఇజ్రాయెల్‌కు అనుకూలంగా ఉన్న ఫతా నాయకుడు అబ్బాస్‌కు మద్దతు ఇవ్వడమే. ఏదో ఒక శిబిరంతో సన్నిహితంగా ఉన్నప్పటికీ, మరో శిబిరాన్ని దూరం చేసుకోవడం భారత్ విదేశాంగ విధానంలో ఎప్పుడూ లేదు. ఇప్పుడు కూడా అమెరికా అనుకూల అరబ్ దేశాలతో సాన్నిహిత్యం పెంచుకుంటున్నప్పటికీ, ఇరాన్‌తో సంబంధాలకు ప్రాధాన్యం ఇస్తున్నది. అతి త్వరలో ఇరాన్ అధ్యక్షుడు హస్సన్ రౌహానికి భారత్ ఆహ్వానం పలుకనుంది. పశ్చిమాసియా భౌగోళిక రాజకీయాలలో భారత్ కీలక పాత్రేమీ పోషించడం లేదు.

# అప్పన్న ఆలయ ఛైర్మన్ అవటం పూర్వజన్మ సుకృతం



సింహాచలం : శ్రీవరాహ లక్ష్మీనరసింహస్వామి ఆలయ అనువంశిక ధర్మకర్త ,కేంద్రమంత్రి శ్రీ అశోక్ గజపతి రాజుగారు కొండ దిగువునగల గోశాలను సందర్శించారు. మందుగా ఆయనకు దేవస్థానం ఈ ఓ కె.రామ చంద్ర మోహన్ స్వాగతం పలికి గోశాలలో జరుగుతున్న వివిధ అభివృద్ధిపనులున చూపించి వివరించారు సేంద్రియ ఎరువులతో పండిస్తున్న పూల తోటను కూరగాయలసేద్యంనుపరిశీలించారు తరువాత వాటర్ హార్వెస్టింగ్ మరియు సొలార్ ప్లాంటను తిలకించారు ధ్యానమందిరం ప్రకృతివైద్యం మొదలగు వాటిని సందర్శించరు గోశాలలొ గోవులసంఖ్యపెంచి చేపట్ట వలసిన అభివృద్ధి కార్యక్రమములు గూర్చి అధికారులతో చేర్చించారు గోశాలలోజరుగుతున్న అభివృద్ధిచూసి సంతోషించి అధికారులనుమెచ్చుకున్నారు అనంతరం కొండపైన పర్యటించి జరుగుతున్న పలుఅభివృద్ధి కార్యక్రమములను పరిశీలించి సూచనలు సలహాలు తెలియజేసారు .మీడియా తో మాట్లడుతూ అప్పన్న ఎందుకో మాకు వంశపారంపర్య ధర్మకర్తగా అవకాశం రావటం పూర్వజన్మసుకృతం అని అన్నారు ఆలయ ప్రొజెక్షన్ గాని భక్తుల సౌకర్యాలకల్పన విషయంలో గాని ముందు చూపుతో వ్యవహరించాలని భక్తులవలన ఆలయములు నడుస్తున్నాయి అని కనుక సౌకర్యాలకల్పనలో ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. అభివృద్ధి అనేది స్టెప్ బై స్టెప్ ప్రాసెస్ గా జరుగుతదనీ. భక్తులు సౌకర్యార్థం కొండమెట్లు ఆధునీకరించుటకు అన్ని ఏర్పాట్లుచేశామని మూడం అయిపోగానే పనులు ప్రారంభిస్తామన్నారు కొండపై అనేకపరిశోధనలు జరిగాయని అన్నారు గోశాల లోని సోలర్ పవర్ ఆర్గానిక్ కూరగాయలు పూలతోటలు కొనియాడారు ఇవి ఇండియా లో బెస్ట్ గా ఇంకా అభివృద్ధిచేయాల్సి వుంది అన్నరు అన్ని ఆలయంలలో మన సోలార్ సిస్టమును అనుసరించి అక్కడ కూడ సొలార్ సిస్టం ప్రవేశపెడుతున్నారు అన్నారు .ఇక్కడ అధికారుల టీం బాగుంది అని టీం వర్కుతో పనిచేస్తున్నారు అన్నారు .మ్యూజియం గురించి మాట్లడుతూ దేవుడు వస్తువులతో మ్యూజియం అంటే ఎన్నో రకాలుగా ఆలోచించాలని ప్రధానంగా సెక్యురిటి ప్రాబ్లెమ్ అనేక అంశాలు పరిగణనలోకి తీసుకోవాలన్నారు వాటర్ హార్వెస్టింగ్ రిసల్ట్ మెల్లగా వస్తదని .భక్తుల సంఖ్య పెరుగుతున్నది అని తగ్గట్టుగా సౌకర్యాలు పెంచాలన్నారు మస్టర్ ప్లాన్ ప్రకారం వకాదని తరువాత వొకటి పనులు జరుగుతాయని వచ్చే భక్తులకు సౌకర్యములతో పాటుగా ప్రశాంతతా ఉండేట్టు చూడాలన్నారు అభివృద్ధి పనులకు సంబంధించి ఫండ్స్ ప్రాబ్లం అనేది మామూలే అన్నారు విశాఖపట్నంలో హిందూ పెళ్ళిళ్ళకు స్థలం మండపాలు అణువుగాలేవని ఇది ఎంతో బాదేస్తుందని అందుకే కొండపైన 100 కల్యాణమండపాలు నిర్మించనున్నాము అని మినిమం ఛార్జ్ వసూలు చేసి అందరకి అందు బాటులో వుంచుతాముఅన్నారు దేవస్థానంలో జరుగు తున్న అభివృద్ధి చూసి సంతోషం వ్యక్తంచేస్తూ మంచి టీంవర్క్ తో పనిచేస్తున్నారు అని అధికారులను ప్రత్యేకంగా కొనియాడారు ఆయన వెంట ఈ ఓ కె.రామచంద్రమోహన్ ఇంజనీరింగ్ అధికారులు ఇతర దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.

# వాడచీపురుపల్లి పిహెచ్‌సిలో డయేరియా

**- వార్డు ప్రారంభం - ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే బండారు**



అదేవిదంగా కమ్యూనిట్ హాల్ ను పన్నెండు లక్షలు సిఅర్ అర్ నిదులు వెచ్చించి ఈహాల్ నునిర్మించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి హజరై అతనిచేతులు మీదగా ప్రారంభించారు. అనం తరము ఆయన మాట్లడుతూ ఎన్టీపిసి సేవలును కొనియాడారు. ఈ

పరవాడ: పరవాడ మండలము వాడచీపురు పల్లి గ్రామంలో గల పిహెచ్ సిలోడయేరియావార్డు మరియు కమ్యూనిట్ హల్ నుమంగళవారము ప్రారబించారు. ఎన్టీపిసిసియస్ అర్ నిదులునుండి ఇరవైఐదు లక్షలువెచ్చించిఈడయేరియాఐవార్డు నిర్మించారు. కార్యక్రమంలో ఎంపిపి మాసవరపు అప్పల నాయుడు, జడ్‌పిటిసిపైల జగన్నాదరావు,సర్పంచ్ సబ్బవరపు రామస్వామి, ఎంపిటిసిశివలంకలక్ష్మి, ఒఅండ్ అమ్ జిఎమ్ సాహు,హెచ్ అర్ ఎజిఎమ్ శివప్రసాద్ ,సియస్ అర్ డిజిఎమ్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# హుదూద్ బాధితులకు ఇల్లు ఇపిస్తామంటూ వసూళ్ల ...

- పేదవారిని టార్గెట్ చేస్తున్న కేటుగాళ్లు ...
- నకిలీ పట్టాలతో బురుడి కోటిస్తున్న వైనం ..
- పోలీసు ల అదుపులో ముగ్గురు నిందితులు ....

కంచరపాలెం : హుధూదు బాధితులకు ఇల్లు ఇపిస్తామంటూ వసూళ్లకు పాల్పడుతున్న ముగ్గురు వ్యక్తులను ఎయిర్ పోర్టు పోలీసు లు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు . ఈమేరకు ఎయిర్ పోర్టు సి.ఐ మళ్ల శేషు తెలిపిన వివరాలు ఇలా వున్నాయి . కే .కోటపాడు మండలానికి చెందిన కుప్ప నాగేశ్వరావు 25 జివిఎంసి సులబ్ కాంప్లెక్ష్ సూపర్ వైజర్ గా విదులు నిర్వహిస్తున్నాడు . ఇతడు గతంలో పలు ఇంటర్ నెట్ సెంటర్లలో పనిచేసిన అనుభవం ఉంది దింతో అతడి పరిచయస్తులైన కొందరితో తనకు జివిఎంసి లో పలుకుబడి ఉందని , రాజకీయా నాయకులతో సంబంధాలు ఉన్నాయని కొంత మంది నాయకులతో కలిపి తీయించుకున్న ఫొటోలు చూపించి ఎవరికైనా ఎన్టీఆర్ గృహలు కావాలంటే ఇపిస్తానని నమ్మిచి సుమారు 15 మంది వద్ద ఏడూ వేల రూపాయల చెప్పున వసూలు చేశాడు. అందుకు తగ్గట్టుగా బాదితులకు నకిలీ పట్టాలను సృష్టించి ఇచ్చాడు .

పట్టాలు నకిలీ వి గా తేలడంతో ఇవిషయాన్ని బాధితులు కొంతమంది పత్రిక ప్రథినిధులతో చెప్పడంతో వారు చాకచక్యంగా వ్యవహరించి నిందితులను పోలీసులకు అప్పగించారు.

ఇవిషయమై బాధితలుల పిర్యాదు మేరకు నాగేశ్వరావు పై కేసునమోదు చెయడం జరిగిందని మరో ఇద్దరు అనుమానితులు వి.హరీష్ 20 ,ఎన్ .ఏడీ ప్రాంతంలో ఒ స్టుడియో నిర్వహకుడు నవీన్ రాజు లను విచారిస్తున్నామన్నారు.

## కవి సమయం

### శ్రీకృష్ణ దేవుడు

అదిగదిగో దేవుడు
శ్రీ కృష్ణ దేవుడు
సర్వ మంతా వున్నాడు.
పరమాత్ముని తలచుటయే పుణ్యమైన దినమని
ప్రతి దినము పరమావది మీరని
గోవర్ధన గిరినెత్తి-భయమన్నది పోగొట్టి
వెతలు మోత మోసిరి- ప్రజలు చెంత నిలిచిరి
క్షణమంత పిలుపుతో - సాయమెంతో వుందని
శ్రమజీవన సాధనలో - సర్వజీవ రాసివి;
కొరత లేని జీవనం - ప్రతి ప్రాణికి ప్రాప్తివి.
పాడగా పాటయందు
ఆడగా ఆటయందు
పనిపాటులు యందును
చిత్తం, శరణం అనుకొని
లేనిదంటు తీరెను
ఉన్నదెంతో యిచ్చెను
విశ్వమంత దివ్యము - దివ్యమైన తేజము.

కవిత రచన :
మజ్జి శ్యామసుందరరావు
సెల్ నెం: 9290839512

# పంచాంగం

| మాసం : మాఘ; తిథి: చతుర్ధశి రా.12.28; శ్రవణం పూర్తి; ఉ.వ.9.29ల 11.15. | బుధవారం 14-02-2018 |
|---|---|


**మేషం** : ప్రవేట్ ఫైనాన్సులో మదుపు, వ్యక్తులకు రుణం ఇవ్వటం క్షేమం కాదు. మీ ఆలోచనలు, పథకాలు కార్యరూపం దాల్చుతాయి. భాగస్వామిక చర్చలు, సంప్రదింపులకు అనుకూలం. స్త్రీలకు ఆరోగ్యం పట్ల శ్రద్ధ అవసరం. శాస్త్ర రంగాల వారికి పరిశోధనలు, ప్రయోగాలకు మంచి గుర్తింపు లభిస్తుంది. మీ వాహనం, విలువైన వస్తువులు జాగ్రత్త. గృహ నిర్మాణాలు, మరమ్మతులకు అనుకూలం. **వృషభం** : విద్యార్థులు మానసికంగా స్థిమితపడతారు.ఉద్యోగస్తులు సమర్థంగా పనిచేసి పై అధికారులను మెప్పిస్తారు. ఒక కార్యం నిమిత్తం ఆకస్మికంగా ప్రయాణం చేస్తారు. స్టేషనరీ, ప్రింటింగ్ రంగాల వారికి పురోభివృద్ధి కానవస్తుంది. **మిథునం** :ఎల్ఐసి, పోస్టల్ ఏజెంట్లు, రిప్రజెంటేటివ్‌లు టార్గెట్‌లను అధిగమిస్తారు. ఉపాధ్యాయులకు, రిప్రజెంటేటివ్‌లకు సదవకాశాలు లభిస్తాయి. స్త్రీలకు ఆరోగ్యంలో అధికమైన జాగ్రత్త అవసరం. **కర్కాటకం** : స్థిరాస్తుల అమ్మకానికై చేయు యత్నాలు వాయిదాపడతాయి. ఉద్యోగస్తులకు అధికారులతో అప్రమత్తత అవసరం. విద్యార్థులకు మిత్రబృందాలు, వ్యాపకాలు అధికం కాగలవు. దీర్ఘ కాలికంగా వేధిస్తున్న సమస్యలు పరిష్కాం˘మవుతాయి. అంతగా పరిచయం లేని వ్యక్తులకు దూరంగా ఉండటం మంచిది. **సింహం** : విద్యార్థులు మానసికంగా స్థిమితపడతారు. దంపతులకు ఏ విషయంలోను పొత్తు కుదరదు. వృత్తి వ్యాపా రాలు ప్రోత్సాహకరంగా సాగుతాయి. గృహమార్పు యత్నం అనుకూలిస్తుంది. స్టేషనరీ, ప్రింటింగ్ రంగాల వారికి పురోభివృద్ధి కాన వస్తుంది. **కన్య** : ధనసహాయం చేసే విషయంలో అప్రమత్తత అవసరం. దైవ దర్శనాలలో ఇబ్బందులను ఎదుర్కొంటారు. ఉద్యోగస్తులు ఓర్పు, నేర్పుతో విజయాన్ని సాధించగలరు. మధ్యవర్తిత్వం వహించటం వల్ల మాటపడక తప్పదు. మార్కెటింగ్ రంగాల్లో ఒత్తిడి పెరుగుతుంది. పాత వస్తువుల వల్ల ఇబ్బం దులు తలెత్తుతాయి. **తుల** : నిరుద్యోగులు చేపట్టిన ఉపాధి పథకాల్లో నిల దొక్కు కుంటారు. జీవితభాగస్వామి ద్వారా ఆర్థిక లాభం పొందుతారు. చిన్నతరహా పరిశ్రమలు, చిరు వ్యాపారులకు సామాన్యం. ప్రముఖుల కలయిక వల్ల ఆశించిన ఫలితం ఉంటుంది. నిర్మాణ పనుల్లో కాంట్రాక్టర్లు, బిల్డర్లకు స్వీయ పర్యవేక్షణ ముఖ్యం. **వృశ్చికం** : దీర్ఘకాలిక రుణాలు తీరుస్తారు. మీ ఆంతరంగిక విషయాలు గోప్యంగా ఉంచండి. ప్రేమికుల అత్యుత్సాహం అనర్థాలకు దారి తీస్తుంది. రావలసిన ధనం వసూలు కావటంతో మీ ఆలోచనలు పలు విధాలుగా ఉంటాయి. కొంతమంది మీ నుంచి ధనం లేక ఇతర్రతా సహాయం అర్థిస్తారు. ముఖ్యుల రాకపోకలు అధికం అవుతాయి. **ధనుస్సు** : వృత్తి వ్యాపారులకు అన్నివిధాలా అనుకూలం. కీలకమైన సమస్యలు పరిష్కారం కావటంతో మీలో కొత్త ఉత్సాహం కనిపిస్తుంది. కుటుంబీకుల కోరికలు తీరుస్తారు. చేపట్టిన పనులు ఆశించినంత చురుకుగా సాగవు. భాగస్వామిక చర్చల్లో మీ అభిప్రాయాలకు ఆమోదం లభిస్తుంది. ఉద్యో గస్తులు కొత్త బాధ్యతలు స్వీకరిస్తారు. **మకరం** : ఒక కార్యం నిమిత్తం ప్రయా ణం చేస్తారు. పత్రికా సంస్థలలోని వారికి ఊహించని సమస్యలెదురవుతాయి. దంప తుల మధ్య చిన్న చిన్న కలహాలు, చికాకులు తప్పవు. కోర్టు వ్యవహారాల్లో కొంత పురోగతి కనిపిస్తుంది. డాక్టర్లు అరుదైన చికిత్సలు విజయవంతంగా పూర్తిచేస్తారు. సభలు, సమావేశాల్లో చురుకుగా పాల్గొంటారు. **కుంభం** : దీర్ఘకాలిక రుణాలు తీరుస్తారు. మీ ఆంతరంగిక విషయాలు గోప్యంగా ఉంచండి. ప్రేమికుల అత్యుత్సాహం అనర్థాలకు దారితీస్తుంది. రావలసిన ధనం వసూలు కావటంతో మీ ఆలోచనలు పలు విధాలుగా ఉంటాయి. **మీనం** : విద్యార్థులు మానసికంగా స్థిమితపడతారు. దంపతులకు ఏ విషయంలోను పొత్తు కుదరదు. వృత్తి వ్యాపా రాలు ప్రోత్సాహకరంగా సాగుతాయి. గృహమార్పు యత్నం అను కూలిస్తుంది. స్టేషనరీ, ప్రింటింగ్ రంగాల వారికి పురోభివృద్ధి కానవస్తుంది. అయినవారితో ఉల్లా సంగా గడుపుతారు. నిరుద్యోగులకు ఉపాధి పథకాల పట్ల ఆసక్తి పెరుగుతుంది. ఆలయాలను సందర్శిస్తారు.





చినగదిలిలోగల నార్త్ షిర్డీ ఆలయంలో పంచమ వార్షికోత్సవం సందర్భంగా దివ్య అలంకరణలో సాయినాధుడు

ఆలయ వార్షికోత్సవముల సందర్భంగా చిన్నారులు ప్రదర్శిస్తున్న నృత్య నాటక ప్రదర్శనలు



స్థానిక పూర్ణామార్కెట్ వద్ద గల దుర్గాలమ్మను అత్యంత వైభవంగా అలంకరించి శివరాత్రి సందర్భంగా భక్తులు దర్శించుకున్నారు.

సూర్యాబాగ్ వద్ద గల విశ్వేశ్వర ఆలయంలో మహా స్వామి వారికి రుద్ర నమక. చమక సహిత అభిషేకం గావిస్తున్న పూజారులు. భక్తులు విశేషంగా దర్శించుకున్నారు.



రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
Minimum 7 days
విజయభాను క్లాసిఫైడ్స్
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 2564353, 2569004

# శివనామస్మరణతో మార్మోగిన శైవక్షేత్రాలు

విజయనగరం : మహాశివరాత్రి మహోత్సవాల సందర్భంగా ఎస్‌వీఎన్ నగర్ శ్రీపశుపతినాధేశ్వర స్వామి ఆలయంలో ప్రాత: కాలం నుండే భక్తులు శ్రీస్వామివారిని దర్శించుకునేందుకు విచ్చేశారు. తెల్లవారుఝాము 3 గంటలకు స్పటికలింగానికి అభిషేకం భక్తులు తెచ్చిన పాలతో శివునికి అభిషేకాలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో గల నందీశ్వరున్ని సేవించారు. విజయగణపతిని పూజించి భక్తులు ద్వాదశి జ్యోతిర్లిగాలను స్వయంగా అభిషేకించారు. సర్వవిద్యలకు అధిపతిలయకారకుడు శ్రీ పశుపతినాధుని సంపూర్ణ ఆరోగ్యం ప్రసాదించమని భక్తులు కోరుకున్నారు. వేలాది భక్తుల రాకపోకలతో ఆలయం కిటకిటలాడింది. శారదా సేవా సంఘం సభ్యులు అధ్యక్షులు గుడిశీ శివకుమార్, బి.హెచ్.సూర్యలక్ష్మి భక్తులకు ప్రసాద వితరణ, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

మహాశివరాత్రి సందర్భంగా అన్ని అన్ని దానాల్లో కన్న అన్నదానం మిన్న అనే ఉద్దేశ్యంతో గణేష్ సంక్షేమ సంఘ సభ్యులు, పల్లంటి ఈశ్వరరావు, భీమసింగ్ లక్ష్మయ్య, కొట్టక్కి వెంకటరమణ, తిరుమరెడ్డి మల్లీశ్వరరావు, కల్లూరి సింహాచలం, బొబ్బిలి శివాలయం వీధి శివాలయం దగ్గర భీదలకు ఆహారపొట్లాలను పంపిణీ చేయడం చేశారు.

శివనామస్మరణతో మారుమ్రోగిన దేవాలయాలు

మహాశివరాత్రి పర్వదినోత్సవం సందర్భంగా శివనామస్మరణతో దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి.

# ఉత్తర వాహిని వద్ద భక్తులు సౌకర్యాలు

## అధికారులకు మంత్రి అయ్యన్న పాత్రుడు ఆదేశం



నర్సీపట్నం : శివరాత్రి పండుగ సందర్భంగా వచ్చే భక్తులకు ఉత్తర వాహిని వద్ద అన్ని సౌకర్యాలు కల్పించాలని భవనాలు శాక మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం ఆయన ఉత్తరవాహిని వద్ద ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్తర వాహిని లో పుణ్యస్నానాలు ఆచరించడానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా చర్యలు చేపట్టామన్నారు. ఉత్తర వాహినిలో 50 లక్షల రూపాయలతో స్నాన ఘట్టాలు నిర్మించామని, రాత్రి జాగరణ చేసేందుకు వీలుగా శ్రీ సత్యనారాయణ స్వామి ఆలయం వద్ద వినోద కార్యక్రమాలు ఏర్పాటు చేశామన్నారు. సంగీత విభావరి, భక్తిరస సినిమాలు ప్రదర్శించేందుకు ఎల్ఈడీ స్క్రీన్, మన సంస్క అతిని చాటిచెప్పే తోలుబమ్మలాట ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. వైద్య ఆరోగ్యశాఖ, విపత్తుల నిర్వహణశాఖ, పోలీసు శాఖలను ప్రత్యేకంగా నియమించడం జరిగిందన్నారు. ఉత్తర వాహినికి పూర్వ వైభవం తెచ్చేందుకు అన్ని చర్యలను చేపట్టామని తెలిపారు. ఆర్డీవో కె.సూర్యారావు, నీటిపారుదల శాఖ ఈ చిన్నంనాయుడు, మున్సిపల్ కమిషనర్ జె. సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.



**మహాశివరాత్రి ఉత్సవాలలో భాగంగా పవిత్ర పుణ్య క్షేత్రం, పురాతనమైన మాధవధార కొండల్లో కొలువైన శ్రీ భ్రమరాంబిక మల్లిఖార్జునస్వామి దేవాలయం లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు ఇందులో భాగంగా భ్రమరాంబిక మల్లికార్జున స్వామి సేవలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన విశాఖపట్నం థర్డ్ ఎం ఎం మేజిస్ట్రేట్ కర్రి ప్రకాష్ బాబు దంపతులు అనంతరం తీర్ధ ప్రసాదాలు అందజేస్తున్న ఆలయ అర్చకులు శ్రీనివాసశర్మ**



**మహాశివరాత్రి ఉత్సవాలలో భాగంగా పవిత్ర పుణ్య క్షేత్రం, పురాతనమైన మాధవధార కొండల్లో కొలువైన శ్రీ భ్రమరాంబిక మల్లిఖార్జునస్వామి దేవాలయం లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు ఇందులో భాగంగా భ్రమరాంబిక మల్లికార్జున స్వామి సేవలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన విశాఖపట్నం రోడ్డు ట్రాన్స్ పోర్ట్ కమిషనర్ యస్ వెంకటేశ్వర్లు దంపతులు అనంతరం తీర్ధ ప్రసాదాలు అందజేస్తున్న ఆలయ అర్చకులు శ్రీనివాసశర్మ**

# శివాలయాలు భక్తులతో కిటకిట




**మెడికల్ క్యాంపును పరిశీలిస్తున్న మంత్రి అయ్యన్న సతీమణి పద్మావతి**

నర్సీపట్నం : మహాశివరాత్రి సందర్భంగా శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. నర్సీపట్నం బలిఘట్టం వద్ద ఉత్తరవాహినిలో ముందుగా భక్తులు పుణ్యస్నానాలు చేశారు. అనంతరం బ్రహ్మలింగేశ్వరస్వామి ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించుకున్నారు. భక్తుల సౌకర్యార్ధం మెడికల్ క్యాంపులు, మజ్జిగ, వాటర్ ప్యాకెట్లు వంటి సదుపాయాలను కల్పించారు.

ఈ మెడికల్ క్యాంపును మంత్రి అయ్యన్న సతీమణి పద్మావతి సందర్శించారు. తహసీల్దార్ వి.వి.రమణ, మున్సిపల్ కమిషనర్ సురేంద్రలు అక్కడ ఏర్పాట్లను పరిశీలించారు.

# భక్తులతో కిక్కిరిసిన కల్యాణపులోవ



భక్తులతో నిండి ఉన్న కళ్యాణపులోవ జలాశయం

రావికమతం : ఉత్తరాంధ్ర జిల్లాల ఆరాధ్యదైవనం శ్రీ కళ్యాణపోతురాజుబాబు ఉత్సవానికి వేలాది మంది భక్తులు తరలివచ్చారు. మహాశివరాత్రి భక్తులు దేవాలయానికి సమీపంలో గల జలాశయాలు పుణ్యస్నానాలు ఆచరించి పోతురాజుబాబు పెద్దింటమ్మలను దర్శించుకున్నారు. స్నానఘట్టాల వద్ద పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. కల్యాణపులోవకు వెళ్లే మార్గంలో అడుగడుగునా పటిష్ట భద్రత ఏర్పాటు చేసి ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా చేశారు. స్నానఘట్టాలు వద్ద గజ ఈతగాళ్లను ఏర్పాటు చేశారు. రాష్ట్ర రోడ్లు భవనాలశాఖ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు పోతురాజుబాబులను దర్శించుకున్నారు.

అక్కడ ఏర్పాటు చేసిన అన్నదానాన్ని ఆయన ప్రారంభించారు.

# మూర్ఛ వ్యాధి పై అవగాహనా అవసరం




విశాఖపట్నం : ప్రపంచ మూర్ఛ వ్యాధి దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆర్కేబీచ్ రోడ్ దగ్గర అవగాహ వాక్ నిర్వహించారు. ఈ అవగాహనా వాక్ ఆర్కేబీచ్ నుండి పామ్ బీచ్ వరకు సాగింది. ఈ అవగాహ వాక్ లో 100 మందిపాల్గొన్నారు. మూర్ఛ వ్యాధిపై ప్రతి ఒక్కరూ అవగాహనా కలిగి ఉండి,మందులను వాడటం ద్వారా వ్యాధిని నయం చేసుకోవచ్చని మైక్యూర్హాస్పిటల్ ప్రముఖ న్యూరోలాజిస్ట్ డాక్టర్ కె. సత్య రావు పేర్కొన్నారు.ప్రాథమిక స్థాయిలోనే వ్యాధి లక్షణాలను జబ్బును వంద శతం నయంచేయవచ్చన్నారు. మాట తడబడటం, వంగి ఒక ప్రక్కకు నడవడం, తీవ్రనరాల సమస్యలు ఉన్నప్పుడు, తల పైభాగంలో చిన్న చిన్న కణితులుఉన్నట్లు గుర్తిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. తలభాగంలో ఒక చిప్ లాంటి వస్తువును ఏర్పాటు చేస్తే మూర్ఛ వ్యాధిని అదినియంత్రిస్తుంది, ఇది కొత్తగా వచ్చిన వైద్య విధానమన్నారు. ఈ అవగాహనావాక్ లో హాస్పిటల్ మేనేజ్మెంట్, హాస్పిటల్ సిబ్బంది,తదితరులుపాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో మహాశివరాత్రి వేడుకలు

యలమంచిలి రూరల్ : మలమంచిలి మున్సిపాలిటీతో పాటు మండలంలో భక్తి శ్రద్ధలతో మహాశివరాత్రి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కొత్తపేటలోని పురాతన రామలింగేశ్వరాలయం, పాతవీధి వీరభద్రరావు ఆలయం, వేణుగోపాలస్వామి ఆలయం, బైపాస్ రోడ్డు సోమస్కందస్వామి ఆలయం, ధర్మవరం శ్రీభావనారుషిస్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు జరిగాయి. ఆర్టీసి కాంప్లెక్స్ వద్ద కొమ్మాయమ్మ గుండం చెరువు పార్వతీపరమేశ్వరుల విగ్రహాల వద్ద భారీ దీపారాధాన కార్యక్రమం జరిగింది. ఆలయాల్లో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేశారు.

# భక్తి శ్రద్ధలతో శివరాత్రి వేడుకలు

రోలుగుంట : శివరాత్రి వేడుకలు భక్తి శ్రద్ధలతో భక్తులు నిర్వహించారు. రోలుగుంట శివాలయం, నిండుగొండ శివాలయాల్లో ఉదయం నుంచి భక్తులు అధిక సంఖ్యలో వచ్చారు. దీంతో దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. శివునికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు.

# శివాలయాలు కిటకిట

కొయ్యూరు : మంగళవారం శివరాత్రి సందర్భంగా శివాలయాలు కిటకిటలాడాయి. కొయ్యూరు, రాజేంద్రపాలెంలో ఉన్న శివాలయాలు కిటకిటలాడాయి. గాదిగుమ్మి జలాశయం వద్ద ఉన్న శివాలయం వద్ద భక్తులు అధిక సంఖ్యలో వచ్చి స్వామివారికి అభిషేకాలు,పూజలు నిర్వహించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లతెత్తకుండా నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు.

# 15న నర్సీపట్నంలో జనఘోష

## ఉత్తరాంధ్ర చర్చా వేదిక కన్వీన కొణతాల



నర్సీపట్నం : గురువారం నర్సీపట్నం కేవీఎన్ఆర్ వద్ద 3 గంటలకు జనఘోష కార్యక్రమంలో భాగంగా ఉత్తరాంధ్ర చర్చా వేదిక కన్వీనర్ కొణతాల రామకృష్ణ పాల్గొని ప్రసంగించనున్నారు. ప్రత్యేక హోదాపై ఇంటర్, డిగ్రీ విద్యార్థులతో ముఖాముఖిగా మాట్లాడతారు.

# వేములపూడి పంచాయతీ పున:విభజనపై చర్చ



నర్సీపట్నం : వేములపూడి గ్రామ పంచాయతీ పున:విభజన, విలీనం పై జిల్లా పంచాయతీ అధికారి ఉత్తర్వుల మేరకు వేములపూడి గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద మంగళవారం గ్రామసభ జరిగింది. పంచాయతీ సర్పంచ్ బోళెం కుమారిలక్ష్మి అధ్యక్షతన ఎంపిటిసిలు, వార్డు మెంబర్లు ఆయా గ్రామాల పెద్దలు, ప్రజల సమక్షంలో గ్రామసభలో చర్చించారు. గ్రామ పంచాయతీ పున:విభజన చేయరాదని, ఇంకోక పంచాయతీలో గ్రామాలను విలీనం చేయరాదని గ్రామసభలో మెజార్టీ ప్రజలు కోరుతున్నందున, దర్మసాగరం గ్రామ పంచాయతీ శివారు గ్రామమైన దుగ్గాడ గ్రామంలో దుగ్గాడ గ్రామస్థుల అభిష్టం మేరకు పంచాయతీ ఏర్పాటుకు, వేములపూడి గ్రామ పంచాయతీలో శివారు శ్రీరాంపురం గ్రామస్థులు అయిన దుగ్గాడ గ్రామంలో విలీనం చేసి నూతన పంచాయతీ ఏర్పాటుకు అంగీకరించారు. తదుపరి శివారు గ్రామాలు వేములపూడి గ్రామ పంచాయతీ పరిధిలో ఉండుటకు మాత్రమే అంగీకరించి పంచాయతీ వారి తీర్మానం, ప్రజల అభిష్టం మేరకు గ్రామసభలో తెలిపిన మాదిరిగా గ్రామ పంచాయతీని పున:విభజన, విలీనము వార్డు మెంబర్ల అభిష్టం మేరకు ప్రస్తుతం ఏ విధమైన మార్పులు చేర్పులు, చేయరాదని ఆమోదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బోళెం నర్సింహమూర్తి, పంచాయతీ కార్యదర్శి బి.ఎ.సుబ్రమ్మణ్యం పాల్గొన్నారు.

# కాశీలో వైఎస్ఆర్‌పార్టీ నాయకులు చిన్నశ్రీను ప్రత్యేక పూజలు

విజయనగరం: మహాశివరాత్రి పర్వదినోత్సవం సందర్భంగా విజయనగరం వైఎస్ఆర్‌కాంగ్రెస్‌పార్టీ రాజకీయ వ్యవహారాల జిల్లా సమన్వయకర్త మజ్జిశ్రీనివాసరావు (చిన్నశ్రీను) అనకాపల్లి పార్లమెంట్‌నియోజకవర్గ సమన్వయకర్తగుడివాడ అమరనాధ్ ఉత్తరప్రదేశ్‌లోని కాశీ (వారణాసి) లోని శ్రీకాశీవిశ్వేశ్వర ఆలయాన్ని దర్శించారు. ప్రత్యేకపూజలు చేశారు. ఆ మహాదేవుడు అందరినీ కరుణించాలని వేడుకున్నారు.

# ఊర్వశి కూడలిలో మరో ప్రమాదం ..

## పాదచారున్ని ఢీకొని మృతి చెందిన వాహన దారుడు ....

కంచరపాలెం : గత వారం ఊర్వశి కూడలి వద్ద జరిగిన రోడ్ ప్రమాదం మరవక ముందే మరొ ప్రమాదం చోటు చేసుకుంది . గతంలో జరిగిన రోడ్ ప్రమాదంలో రోషణి "7 " అనే చిన్నారి మృతి చెందగ మంగళవారం రాత్రి 8 గంటల సమయంలో జరిగిన రోడ్ ప్రమాదంలో కంది కట్ల గౌతమ్ "19 " మృతి చెందాడు . ప్రమాదానికి సంబందించి స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కంచరపాలెం , అశోకనగర్ ప్రాంతానికి చెందిన గౌతమ్ మంగళవారం రాత్రి తన ద్విచక్ర వాహనం పై ఐ .టి.ఐ కూడలి ప్రధాన రహదారి పై వెళ్తున్న సమయంలో ఊర్వశి కూడలి వద్ద కు చేరుకునే సరికి అటుగా వెళ్తున్న పాద చారునికి డీ కొనడంతో గౌతమ్ తలకి తీవ్ర గాయలు కావడంతో అక్కడిక్కడే మృతి చెందాడు. ప్రమాదంలో గాయపడ్డ మరొ వ్యక్తికి స్థానికులు కేజి హెచ్ కు తరలించారు . ఘటన స్థలాన్ని కంచరపాలెం సి.ఐ చంద్ర శేఖర్ , కంచరపాలెం ట్రాఫిక్ సి.ఐ జి.శ్రీనివాస్ రావు పరిశీలించారు.

**ప్రమాదాలు జరిగిన తీరు మార్చుకొని ట్రాఫిక్ పోలీసు లు ...**

**వాహన దారులపై కేసులు నమోదు పైనే దృష్టి ...**



బి.ఆర్ .టి.ఎస్ . రహదారి పై ఎన్ని ప్రమాదాలు జరిగిన ట్రాఫిక్ పోలీసు లు తీరు మారదా అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు . వారం గడవక ముందే బి.ఆర్ .టి.ఎస్ . రహదారి పై ప్రమాదాలు జరగుతున్న పోలీసు లు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని వాహనదారులు ఆరోపిస్తున్నారు . బి.ఆర్ .టి.ఎస్ . రహదారి పనులు పూర్తి కాక పోవటం వలనే నిత్యం రహదారి ప్రమాదాలు జరిగి ఎందరో ప్రాణాలు కోల్పోతున్నారని . మరొ ప్రక్క ట్రాఫిక్ పోలీసు లు కనిషం బి.ఆర్ .టి.ఎస్ . రహదారి వైపు కనేతైనా చూడటం లేదని కేవలం ప్రమాదాలు జరగుతున్న సమయంలోనే ట్రాఫిక్ పోలీసు లు దర్శనమిస్తున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు .

# విజ్ఞతను పెంపొందించేవి గ్రంథాలయాలు

విజయనగరం:ప్రజల్లో విజ్ఞతను పెంపొందించేవి గ్రంథాలయాలని, వాటిని ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కేంద్రపౌర విమాన యానశాఖమంత్రి అశోక్‌గజపతిరాజు కోరారు. జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షునిగా బొద్దుల వెంకట నరసింగరావు బాధ్యతలు చేపట్టిన సందర్భంగా సోమవారంస్థానిక జిల్లా గ్రంథాలయం ఆవరణలోని గురజాడ కళాభారతి ప్రాంగణంలో అభినందన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న కేంద్రమంత్రి అశోక్‌గజపతిరాజు మాట్లాడుతూ మానవాభ్యుదయానికి, మానవుల్లో విలువలు పెంచేందుకు అహరం కృషిచేసిన గురజాడ పేరుపెట్టుకున్న ఈ ప్రాంగణానికి కొత్త పాలకవర్గం మరింత వన్నె తేవాలని, గ్రంథాలయ అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేసి, విజయనగరం కీర్తిని ఇనుమడింపచేయాలని కోరారు. మానవ విలువలను పెంచేందుకు బాధ్యతాయుతంగా కృషి చేయాలన్నారు. అందుకోసం మన ధర్మాన్ని మనం పరిరక్షించాలని, ఫలితం దానంతట అదే వస్తుందన్నారు. ప్రజల్లో నైతికత, బాధ్యత, మానవతా విలువలు పెరగనంతవరకు ప్రభుత్వాలు ఎంత కృషి చేసినా, చట్టాలు ఎన్ని రూపొందించినా ఫలితం ఉండదన్నారు. తాను రాజకీయరంగప్రవేశం చేసిన 1978లో విజయనగరాన్ని హరితవనంగా తీర్చిదిద్దేందుకు కంకణం కట్టుకున్నానని అన్నారు. అయితే అనంతరం వచ్చిన వ్యక్తులను ఆ ఆలోచనను మంటగలిపారన్నారు. మరోమారు ఆ ప్రయత్నం చేసినప్పటికీ ఫలితం లేకపోయిందన్నారు. దేశంలో నేడు కన్యాశుల్కం అరికట్టకలిగామంటే, పిల్లల విహహాలు తగ్గాయంటే గురజాడ రచించిన 'కన్యాశుల్కం' పట్ల ప్రజలు ప్రభావితమవ్వడమే కారణమన్నారు. ప్రజలు చైతన్యవంతమైతేనే ఏదేనా లక్ష్యం సిద్ధిస్తుందన్నారు.

ఆ ప్రజాచైతన్యానికి విజ్ఞులు కృషి చేయాలని, అందుకు గ్రంథాలయాలు స్థావరాలు కావాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు.

DISTANCE EDUCATION
B.a., B.Com., B.Sc., M.A., M.Com., M.Sc., All Groups
GRACE ACADEMY
SBI మేడపైన - సబ్బవరం
77806 64414, 99666 99633


DSC + TET
SGT - & S A Social
Group IV & Group
VRO - VRA
క్లాసులు ప్రారంభమయినవి
GRACE ACADEMY
SBI మేడపైన - సబ్బవరం
77806 64414, 99666 99633

# కాలభైరవునికి మంత్రి మల్లాడి పూజలు

యానాం : భైరవపాలెంలో కొలువైఉన్న కాలభైరవునికి పుదుచ్చేరి ఆరోగ్య శాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంగళవారం ఉదయం మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు కాలభైరవుని దేవాలయంలో మంత్రి మల్లాడి కృష్ణారావు, ఉదయలక్ష్మి దంపతులు కాలభైరవుని దర్శించుకుని, మొక్కులు చెల్లించుకున్నారు. వేద పండితుల సమక్షంలో ప్రత్యేక పూజలు చేశారు. ప్రతీ ఏటా కాలభైరవుని దర్శించుకుని ఈ విధంగా పూజించడం ఆనవాయితీగా జరుగుతోందన్నారు. ఈయన వెంట యానాంకు చెందిన పలువురు నాయకులు, ఆ గ్రామ పెద్దలు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



### శివలింగానికి పాలాభిషేకం.. శివాలయంలో ప్రత్యేక పూజలు



మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని రాజీవ్ గాంధీ బీచ్‌లోని శివంబాక్కం వద్ద శివలింగానికి పుదుచ్చేరి ఆరోగ్య శాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు దంపతులు పాలాభిషేకం నిర్వహించారు. మంగళవారం ఉదయం గౌతమీ గోదావరిలో పుణ్య స్నానాలు ఆచరించి వేదపండితులు, అర్చకుల సమక్షంలో శివలింగానికి పాలాభిషేకం నిర్వహించారు. వేలాది మంది భక్తుల సమక్షంలో ఈ పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం స్థానిక శివాలయంలో వేదపండితులు సమక్షంలో గుడికి పట్టువస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పరిపాల నాధికారి దవుళూరి సుబ్రహ్మణ్యేశ్వరరావు, మునిసిపల్ కమిషనర్ గౌరి సరోజిని, దేవస్థాన కమిటీ చైర్మన్ కాపగంటి ఉమాశంకర్‌లు పూజలు నిర్వహించారు.

శివనామస్మరణతో ఆలయాలు పోటెత్తాయి, ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు అన్ని ఏర్పాట్లను నిర్వహించి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

# అభివృద్ధి పనుల పరిశీలన



యానాం : కోట్లాది రూపాయల వ్యయంతో చేపట్టిన వివిధ అబివృద్ధి పనులను పుదుచ్చేరి ఆరోగ్య శాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు పరిశీలించారు. ఎస్.ఆర్.కె. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో 3 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న అదనపు తరగతి గదుల నిర్మాణపు పనులను ఆయన పరిశీలించారు.

వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభించిన నాటికి పనులు త్వరిత గతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అలాగే ఐలాండ్-5లో కోట్లాది రూపాయలతో జరుగుతున్న అభివృదిద్ధ పనులను ఆయన పరిశీలించారు. పనులు నత్తనడక సాగడంపై ఆయన అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్టర్లను ఆదేశించారు. ఈయన వెంట పరిపాలనాధికారి దవుళూరి సుబ్రహ్మణ్యేశ్వరరావు, ప్రజాపనుల శాఖ ఇఇ రామదాసు, ఏఈ మేడిశెట్టి శ్రీనివాస్, ఏఈ వెంకన్నబాబు, పలువురు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాకారులకు బహుమతి ప్రదానం



యానాం : బాల్‌బ్యాడ్మింటన్ క్రీడా పోటీలలో ప్రతిభ కనబరిచి బహుమతులు గెలుచుకున్న క్రీడాకారులకు పుదుచ్చేరి ఆరోగ్య శాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు బహుమతలు, నగదు, ఆర్థిక సహాయం అందించారు. మంగళవారం ఉదయం యర్రా గార్డెన్స్‌లోని మంత్రి మల్లాడి స్వగృహంలో ఈ కార్యక్రమం జరిగింది. వివిధ రాష్ట్ర స్థాయిల్లో క్రీడాపోటీలలో పాల్గొని బహుమతులు సాధించిన ఇద్దరు క్రీడాకారులకు 2,000, 6,000 నగదును బ్యాట్‌లు, కిట్లు, ప్రశంసా పత్రాలు, బహుమతులను అందజేశారు. బాల్‌బ్యాడ్మింటన్‌లో అత్యంత ప్రతిభ కనబరిచిన క్రీడాకారిణికి రూ. 10,000 నగదు, ఆర్థిక సహాయాన్ని అందజేశారు. బాల్‌బ్యాడ్మింటన్ క్లబ్ అధ్యక్షుడు కాపగంటి శేష సుమన్ ఏర్పాటు చేసిన నగదు, బహుమతులు మంత్రి మల్లాడి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో బాల్‌బ్యాడ్మింటన్ క్లబ్ కోచ్ బుట్టా మోహన్, అధ్యక్షుడు బొమ్మిడి ప్రసాద్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# శివన్నామస్మరణతో మార్మోగిన పాదగయ పోటెత్తిన భక్తులు



పిఠాపురం : మహాశివరాత్రి పురస్కరించుకుని దక్షిణకా శీగా ప్రసిద్ధి చెందిన పిఠాపురం పాదగయ క్షేత్రం మంగళవారం మహాశివరాత్రి సంధర్భంగా భక్తులతో కిటకిటలాడింది. ఆలయ ప్రాగంణ మంతా శివన్నావమ్మనమ్రంణతో మార్మోగింది. మహాశివరాత్రి పురస్కరించుకుని శ్రీ ఉమాకుక్కుటేశ&్వరస్వామి శ్రీ రాజరాజేశ్వరి అమ్మవార్లకు తెల్లవారుజాము నుండి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాదగయలో ఉన్న పుష్కరిణిలో స్నానాలు ఆచరించేందుకు భక్తులు అధిక సంఖ్యలో పోటెత్తారు. పుష్కరిణిలో స్నానాలు ఆచరించిన అనంతరం కుక్కుటేశ్వరస్వామి, రాజరాజేశ్వరి అమ్మవారును, పదవ శక్తి పీఠం శ్రీ పుహూతీకా అమ్మవారిని భక్తులు దర్శించుకున్నారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేసినట్లు ఆలయ అధికారులు తెలిపారు. స్వామివారి దర్శనంకై వచ్చే భక్తులు కోసం ప్రత్యేక క్యూలైన్లను ఏర్పాటుచేసి దానిపై రద్దీ లేకుండా తగు సిబ్బందితో ముందుకు సాగిస్తున్నట్లు తెలిపారు. క్షేత్రంనకు వచ్చే వృద్ధులు, పిల్లలు, వికలాంగులకు ప్రత్యేక దర్శనంలో పంపిస్తున్నామన్నారు. భక్తులకు ఇబ్బంది కలుగకుండా రూ.20, రూ.40, ఉచిత దర్శనం వంటి క్యూలైన్లను ఏర్పాటుచేశారు. స్వామి వారిని స్థానిక ఎమ్మెల్యే ఎస్.వి.ఎస్.ఎన్.వర్మ దర్శించుకుని, ఏర్పాట్లను పరిశీలిస్తున్నారు. మంగళవారం సుమారు లక్షమంది భక్తులు వచ్చినట్లు తెలిపారు. స్వామి వారిని దర్శించేందుకు మాజీ మంత్రివర్యులు కొప్పన మోహనరావు కుటుంబసమేతంగా విచ్చేసారు. అలాగే జిల్లా అడిషనల్ ఎస్పీ డి.దామోదర్, జనసేన నాయకులు ఎమ్.జగదీష్ చంద్రవాసు, సురవరపు సురేష్, తెలుగుదేశం పార్టీ నాయకులు రెడ్డెం భాస్కరరావు ఉన్నారు.

# విస్తృతంగా పోలీసు తనిఖీలు

పెద్దాపురం : తరుచు జరుగుతున్న ప్రమాదాల నేపథ్యంలో పెద్దాపురం పోలీసులు విస్తృతంగా వాహనాల తనిఖీలు నిర్వహించారు. ద్విచక్ర వాహనాలలో త్రిబుల్ రైడింగ్, వాహనాలు నడిపే వారు మైనర్లు కావడం, డ్రయివింగ్ లైసెన్స్‌లు మొదలగు అనుమతులు లేకపోవడంతో పట్టణంలో భారీగా వాహనదాడులను నిర్వహించి స్టేషన్‌కు తరలించినట్లు ఎస్ఐ కృష్ణ భగవాన్ తెలిపారు. వాహనదారులు హెల్‌మెట్ ధరించకపోవడం, విపరీతమైన వేగంతో దూసుకుపోవడం వలన ప్రమాదాలు జరుగుతున్నాయని, ప్రయాణంలో తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి అనేక పర్యాయాలు అవగాహన సదస్సులు నిర్వహించడం జరిగినప్పటికీ వాహనచోదకులు నిర్లక్ష్యం వహిస్తున్నారని, దీనివలన ప్రమాదాలు కొనితెచ్చుకుంటున్నారని ఎస్ఐ అన్నారు. వాహనదారులు నిబంధనల ప్రకారం నడుచుకోవాలని ఎస్ఐ కోరారు. నిబంధనలకు విరుద్ధంగా ప్రయాణించిన వాహనదారులపై తగిన చర్యలు తీసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ప్రసాద వితరణ

పిఠాపురం : మహాశివరాత్రి సంధర్భంగా ఆలయానికి వచ్చే భక్తులకు పట్టణానికి చెందిన శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి విశ్వబ్రాహ్మణ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పాదగయకు ఎదురుగా ఉన్న శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారి ఆలయం వద్ద భక్తులకు చక్కెరపొంగలి, పులిహోర, మజ్జిగ, వాటర్‌ప్యాకెట్లు పంపిణీ చేశారు. పంపిణీ చేసిన వారిలో శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి విశ్వబ్రాహ్మణ సంక్షేమ సంఘం అధ్యక్షుడు వరదా శేషు కుమార్, ప్రధానకార్యదర్శి యాండ్ర సదాశివాచార్యులు, ట్రెజరర్ వంపోలు పద్మరాజు, వంపోలు శ్రీను, మారోజు నాగు, దానలకోట సత్యనారాయణ, వెదురుపర్తి ప్రసాద్, యాండ్ర శ్రీ వీరవెంకట సునీల్ కుమార్ తదితరులున్నారు.

# 21న మత్స్యకార సదస్సును జయప్రదం చేయండి




యానాం : మత్స్యకారులను ఎస్టీ జాబితాలో చేర్చాలని మత్స్యకారులు తలపెట్టిన మత్స్యకార సదస్సు శ్రీకాకుళంలో ఈ నెల 21న జరగనున్న సదస్సును జయప్రదం చేయాలని పుదుచ్చేరి ఆరోగ్య శాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు పిలుపునిచ్చారు. మంగళవారం ఉదయం యర్రా గార్డెన్స్‌లోని మంత్రి మల్లాడి స్వగృహంలో శ్రీకాకుళం జిల్లా నుంచి వచ్చిన మత్స్యకారుల సమావేశంలో పిలుపునిచ్చారు. ఈ నెల 21న శ్రీకాకుళం జిల్లాలో జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ అధ్యక్షతన జరగనున్న ఈ సదస్సులో రాష్ట్ర మత్స్యకారులందరూ పాల్గొని జయప్రదం చేయాలని సంబంధిత నాయకులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో మేడా సుధాకర్, చింతా సూర్యనారాయణ, ఎం. పాలుగొనారావు, ఎం. రామారావు, కె. ఉదయశంకర్, బడి గౌరీదేవి, సూరిబాబు, పలువురు మత్స్యకార నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉరి వేసుకుని బట్టీ కార్మికుడు మృతి

ఆలమూరు :- మండల పరిధి జొన్నాడ లంక గ్రామంలో ఇటుకబట్టీలో నివశించుచున్న వలస కార్మికడు సబర్ లోక్‌నాథ్ (31 సం॥లు) ఒరిస్సా రాష్ట్రం, పద్మాపూర్ మండలానికి చెందిన ఇతను తను వుంటున్న నివాసంలో ఉరివేసుకుని మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం జొన్నాడ లంకలో ఒక ఇటుక బట్టీ వద్ద భార్యతో నివాసం వుంటున్నాడు. సోమవారం తెల్లవారు జామున ఇతని భార్య సబర్ జానకి ఇటుకబట్టీ పని నిమిత్తం వెళ్లటానికి అతనిని పిలువగా భార్యతో గొడవపెట్టుకొనడంతో ఆమె ఒంటరిగా పనిలోనికి వెళ్లి అరగంట తర్వాత ఇంటికి వచ్చి చూడగా ఆమె భర్త లోక్‌నాథ్ ఇంటిలో వున్న దూలానికి ప్లాస్టిక్ తాడుతో ఉరివేసుకుని మృతి చెందినట్లు ఆమె ఆలమూరు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో హెచ్. ఎస్. సత్యనారాయణ కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నారు.

# మడికి కూరగాయల మార్కెట్‌లో 18వేల మందికి అన్న సంతర్పణ



ఆలమూరు :- మండల పరిధి మడికిలో వున్న శ్రీ అభయాంజనేయ స్వామి అంతరాష్ట్ర కూరగాయల మార్కెట్‌లో మంగళవారం మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని కనీవినీ ఎరుగని రీతిలో అన్న సంతర్పణ జరిగింది. కమిటీ అధ్యక్షులు దొండపాటి సుబ్బరాజు, పాలూరి సత్తిబాబు, పర్వతనేని వెంకటరామారావు, సిహెచ్. సింహాచలం తదితర కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి కొత్తపేట మాజీ ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, ఎంపిపి కొత్తపల్లి ధనలక్ష్మి, కొత్తపల్లి కృష్ణ తదితర టిడిపి నాయకులు, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# జనసేన ఆధ్వర్యంలో భక్తులకు పులిహోర పంపిణీ

పిఠాపురం : శివారాత్రిని పురస్కరించుకుని దూరప్రాంతాలనుండి వచ్చే భక్తులకు స్థానిక టిటిడి దేవస్థానం వెనుక విరవాడ రోడ్డులో జనసేన పార్టీ ఆధ్వర్యంలో జనసేవాదళ్ తరుపున భక్తులకు పులిహోర, మజ్జిగ, వాటర్ ప్యాకెట్లు పంపిణీచేశారు.

పంపిణీ చేసిన వారిలో జనసేన నియోజకవర్గ నాయకులు ఎమ్.జగదీష్ చంద్రవాసు, సుంకర సురేష్, బాదం హేమంత్, రాజు, కె.భవానీ శంకర్, ముమ్మిడి శివశంఖర్, బాలిపల్లి అనిల్, కర్నిడి శ్రీను, చిట్టి సిద్ధు పెడిరెడ్ల, తదితరులున్నారు.

# శ్రీ విక్రమ భట్టీశ్వర స్వామి ఆలయంలో అఖండ దీపారాధన

ఆలమూరు :-మండల కేంద్రం, ఆలమూరులో వేంచేసియున్న శ్రీ పార్వతీ సమేత విక్రమ భట్టీశ్వర స్వామి వారి ఆలయంలో మహాశివరాత్రి సందర్భంగా మంగళవారం ఆలయ కార్యనిర్వహణాధికారి ఆకుల సత్యవర్ధనరావు పర్యవేక్షణలో ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించి, సాయంత్రం గం. 6-30 ని॥లకు అఖండ దీపారాధన కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది.

అలాగే మండల పరిధిలోని శివాలయాల్లో ప్రత్యేక పూజలు జరుగగా పెనికేరులోని యిష్టకాంతేశ్వరస్వామి వారి ఆలయంలో కోటి దీపాలంకరణ మహోత్సం ఘనంగా నిర్వహించారు.

# భీమేశ్వర ఆలయానికి పోటెత్తిన భక్తులు

ఆలమూరు :- పంచారమ క్షేత్రమైన సామర్లకోట లోని భీమేశ్వర స్వామి అలయంలోమహాశివరాత్రి సందర్భంగా మంగళవారం భక్తులు స్వామి వారి దర్శన నిమ్మితం తరలివచ్చారు గోదావరి అలయపుష్కరిణిలో పుణ్యస్నానాలు ఆచరించిన భక్తులు శివనామ స్మరణతో గర్భాలయలలోని స్వామి వారిని బాల త్రిపురసుందరి అమ్మవారిని దర్శించుకున్నారు పంచారామల్లో నాలుగుచోట్ల బోగలింగాలను సామర్లకోట లో బోగలింగస్వామి అవతరించడంతో సామర్లకోట భీమేశ్వర స్వామి వారిగా ప్రసిద్ధి గాంచింది సుమారు కిలోమీటర్ మేర భక్తులు బారులు తీరి స్వామివారిని దర్శించుకున్నారు ట్రస్ట్ బోర్డు ఆలయాధికారుల సహకారంతో భక్తులకు సౌకర్యాలు ఏర్పాటు చేశారు వేలాదిగా భక్తులు తరలిరావడంతో ఆలయ ప్రాంగణమంతా శివనామ స్మరణతో మార్మోగింది ఉపముఖ్యమంత్రి నిమ్మకాయల చిన్న రాజప్ప,ఎంపీ తోట నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ ఉమాచంద్ర మౌళీశ్వర ఆలయంలో

# వెయ్యి రుద్రాక్షలతో రుద్రాభిషేకం


సింహాచలం : విజినిగిరిపాలెం చంద్రగార్డెన్ సమీపంలో వెంచేసియున్న శ్రీ ఉమా చంద్రమౌళీశ్వర స్వామి వారి ఆలయంలో మహాశివరాత్రి వేడుకలు కడు రమ్యంగా జరిగినవి ఉదయం నుంచే భక్తులు భారీగా హాజరై స్వామి వారికి ప్రత్యేక అభిషేకములు జరిపి స్వామి వరికి ఫలపుష్పదులు స్వామికి సమర్పించారు విజినిగిరిపాలెం మరియు సింహచలం చుట్టుప్రక్కల గ్రామస్తులు బారీగా హాజరగుట వలన ఆలయం భక్తులు తో నిండిపోయి శివ పంచాక్షరీ నామంతో మారుమ్రోగింది .ఆలయ సబ్యులు ఆధ్వర్యంలో భక్తులుకు ప్రసాద వితరణ జరిగినది . సాయంత్రం మొదలుకొని లింగోద్బవ కాలం వేకువజాము వరకు స్వామివారికి ద్వాదశ సోదరులు అధ్వర్యంలో 1000 రుద్రాక్షలతో స్వామికి రుద్రాభిషేకము జరపనున్నట్టు అర్చకస్వామి ఉదయకృష్ణ మరియు ఆలయ సబ్యులు అప్పరావు, సత్యవతి ఇతర సభ్యులు తెలిపారు.


## ఐదు కేజీల వెండి వస్తువులు బహుకరించిన ఎమ్మెల్యే పీలా దంపతులు

అనకాపల్లి : గవరపాలెం శ్రీ భోగలింగేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని స్థానిక ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ దంపతులు మూడులక్షల రూపాయలు విలువైన ఐదు కేజీల వెండి వస్తువులను స్వామివారికి మంగళవారం బహుకరించారు.

అనంతరం స్వామివారిని దర్సించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ భక్తజన మండలి అధ్యక్షులు మళ్ల సత్యనారాయణ, ధర్మకర్తలు దొడ్డి జగదీశ్వరరావు, కర్రి మల్లేశ్వరరావు, సూరిశెట్టి నూక శివఅప్పారావు, పీలా పూర్ణ చంద్రరావు, కొణతాల తులసీ శ్రీనివాసరావు, ఆరిపాక పద్మ, దాడి త్రినాధ్, బుద్ద అప్పల నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## విశాఖలో అతివైభవంగా నిర్వహించిన కోటి లింగాభిషేకం కార్యక్రమానికి హాజరైన సినీ నటులు బాలకృష్ణ, కైకాల సత్యానారాయణ, ఎం.పీ. మురళీమోహన్, మంత్రి గంటా శ్రీనివాసరావు, తదితరులు





మహాశివరాత్రి ఉత్సవాలలో భాగంగా పవిత్ర పుణ్య క్షేత్రం, పురాతనమైన 39 వార్డ్ మురళీ నగర్ ఉమా రామ లింగేశ్వరా స్వామి దేవాలయం లో శివరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహించారు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారూ  అనంతరం తీర్ధ ప్రసాదాలు  ఆలయ అర్చకులు భానుమూర్తి, గోపిశర్మ అందజేశారు.


# 'దళిత తేజం' పేరుతో తెదేపాప్రభుత్వం క్రొత్త డ్రామాలాడితే చూస్తూ ఊరుకోం

### - రాష్ట్ర వైకాపా ఎస్సీసెల్ ప్రధానకార్యదర్శి మర్డపూడి పరదేశి




గాజువాక: 'దళిత తేజం' పేరుతో తెదేపాప్రభుత్వం క్రొత్త డ్రామాలాడితే చూస్తూ ఊరుకోమని, రాష్ట్రంలోని దళితులకు తెదేపా ప్రభుత్వం ఎటువంటి న్యాయం చేయలేదని, ప్రచారాలకే పరిమితమని రాష్ట్ర వైకాపా ఎస్సీసెల్ ప్రధానకార్యదర్శి మర్డపూడి పరదేశి ధ్వజమెత్తారు. మంగళవారం గాజువాకలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అధికారంలోనికి వచ్చి సుమారు 4సం. అవుతున్న దళితులకు ఎటువంటి న్యాయం చేయలేదని, పైగా దళితులపై దాడులకు పాల్పడుతున్నారని విమర్శించారు. రాష్ట్రంలో అనేక మంది దళితులు అనేక సమస్యలతో ఇబ్బందులకు గురవుతున్నారని, తిండిలేక నీడలేక, నానా కష్టాలు పడుతున్నారని, వారిని ఆదుకునే చర్యలు తెదేపా ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేసారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కళ్ళ బొల్లి మాటలతో కాలక్షేపం చేస్తున్నారని, పైగా దళిత తేజంమని కార్యక్రమంతో మరింత దళితులను మోసం చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో ప్రతీ చోట దళితులపై దాడులు జరుగుతూనే ఉన్నాయని, వాటిని నివారించే చర్యలు తెదేపా ప్రభుత్వం తీసుకోకపోవడం దారుణమని ఆగ్రహం వ్యక్తం చేసారు. చోడవరం మండలం బుచ్చయ్యపేటలో తెలుగుదేశం పార్టీ నాయకులు రెచ్చిపోయి దళిత మహిళలను భూములు వదిలి వెళ్ళకపోతే చంపేస్తామని బెదరించారన్నారు. అలాగే పశ్చిగోదావరి జిల్లా గరగపర్రులో భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్.అంబేద్కర్ విగ్రహాన్ని పెడుతుంటే తెదేపా నాయకులు అడ్డుకొని దళితులను పోలీస్‌స్టేషన్‌కు తరలించారని ఆందోళన వ్యక్తం చేసారు. ప్రకాశం జిల్లా దేవరాపల్లి గ్రామంలో దళిత భూములను లాక్కొని తెదేపా నాయకులు చిత్రహింసలకు గురిచేసారని అన్నారు. పెందుర్తి మండలంలో జెర్రిపోతులపాలెంలో దళిత మహిళపై అతిదారుణంగా తెదేపా నాయకులు బట్టలు విప్పి చిత్రహింసలకు గురిచేసి, భూములను లాక్కోనే ప్రయత్నాలు చేసారని అన్నారు. ఇన్ని జరిగినా దళితా మంత్రులు నక్కాఆనంద్‌బాబు, జవహర్, జూపూడి ప్రభాకర్, కారం శివాజిలు స్పందించకపోవడం దారుణమని అన్నారు. దళిత తేజంమని కొత్తడ్రామాకు తెదేపా తెరతీసిందని దీన్ని దళితులు గమనిస్తున్నారని, తప్పకుండా తెదేపాకు బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైకాపా దళిత నాయకులు వై.మస్తానప్ప, కటికల కల్పన, కాకినాడ పెంటారావు, రవి, కాకర వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.





మహా శివరాత్రి మహోత్సవాల సందర్భంగా దొండపర్తిలో గల ఎరుకమాంబ అమ్మవారిని దర్శించుకున్న దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్, ఏసీపీ ట్రాఫిక్ కింజరాపు ప్రభాకర రావు, బిజెపి ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు, 15వ వార్డు టిడిపి అధ్యక్షుడు అల్లూరి సత్యనారాయణ రెడ్డి, ఆలయ ఇఓ నీలిమ, ధర్మకర్తల మండలి ముక్కి రామకృష్ణ, మజ్జి వెంకట సత్య నారాయణ, జి. గురునాథ రెడ్డి, ఈశ్వరరావు, సుజాత, గంగరాజు, వెంకట సత్య గురుగోవింద్, అల్లూరి జయరాంబాబు రెడ్డి, గంగవరపు శ్రీనివాసరావు, లక్ష్మీ శివప్రసాద్, వెంకటేశ్వర రెడ్డి, కోటేశ్వర రెడ్డి, జన్మభూమి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.






గ్రేటర్ విశాఖ 28వ వార్డు శ్రీ నీలమ్మ వేపచెట్టు అమ్మవారి దేవస్థానాన్ని మహాశివరాత్రి సందర్భంగా దర్శించుకున్న ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ దర్శించుకున్నారు. వార్డు అధ్యక్షుడు బంటుపల్లి సూర్యనారాయణ దంపతులు.

## ఉషా పోటీల్లో రావులపాలెం విద్యార్థుల ప్రతిభ

### అభినందించిన మాజీ ఎమ్మెల్యే బండారు



రావులపాలెం : బాల బాలికలు క్రీడల్లో ప్రావీణ్యం పొంది ఆత్మరక్షణ తోపాటు రాష్ట్ర కీర్తి ప్రతిష్టలు పెంపొం దించుకోవచ్చని నియోజక వర్గ టిడిపి ఇన్‌చార్జ్ బండారు సత్యానందరావు అన్నారు. స్థానిక టిడిపి పార్టీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఈ నెల గుంటూరు జిల్లాలో 10, 11 తేదీల్లో జరిగిన రాష్ట్ర స్థాయి ఉషా చాంపియన్ షిప్ పోటీల్లో పాల్గొని విజయ కేతనం ఎగురవేసిన బాలబాలికలను బండారు అభినందించారు. ఈ పోటీల్లో లక్ష్మీపోలవరానికి చెందిన కోనాల రమ్య 40 కేజీల విభాగంలో, ఈతకోట, రావులపాలెంకు చెందిన జె రమ్యశ్రీ, ఎమ్ సాయితేజలు బంగారు పతకాలు సాదించారు. అలాగే వివిధ విభాగాల్లో జి. అవినాష్ రెడ్డి, డి. మౌనిక, ఎమ్. మనశ్వి సిల్వర్ మెడల్స్ సాదించగా కె. రామలక్ష్మి, ఎమ్. రామకృష్ణారెడ్డిలు బ్రౌన్స్ మెడల్ సాదించారు. వీరికి ప్రత్యేక శిక్షణనిచ్చి పథకాలు సాదించడానకి దోహదపడిన టి అబ్బులును ఈ సందర్భముగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట జెడ్‌పిటిసి దరనాల రామకృష్ణ, టౌన్‌పార్టీ అధ్యక్షులు వెలగల శ్రీనివాసరెడ్డి, పున్నపు బూరయ్య, జక్కంపూడి వెంకట స్వామి, ఏఎమ్‌సి డైరెక్టర్ కోనాల వెంకట్రావు, తదితరులు పాల్గొన్నారు.

# యువత పరిశ్రమల స్థాపనకు ముందుకు రావాలి

- చిన్న తరహా పరిశ్రమల ఆధునీకరణకు చర్యలు
- ఎంపీ కంభంపాటి హరిబాబు





కంచరపాలెం : పరిశ్రమల ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం సుముఖంగా ఉందని ఎంపీ కంభంపాటి హరిబాబు పేర్కొన్నారు. ఈమేరకు ఆర్ .అండ్ .బి కూడలి వద్ద నున్న మారియట్ హోటల్‌లో వివిద కలశాలలకు విద్యార్థులకు నిర్వహించిన అవగహన సదస్సులో పాల్గున్న ఆయన ఈ సందర్బంగా మాట్లడుతూ కేంద్ర ప్రభుత్వం చిన్న పరిశ్రమల ఏర్పాటుకు అన్ని చర్యలు చేపడుతుందన్నారు . విద్యార్థులే పరిశ్రమల ఏర్పాటు చేసుకునే విదంగా ప్రభుత్వం పలు అవకశాలు కల్పిస్తుందని వాటిని సధ్వినియోగం చేసుకొవాలని కోరారు.

విద్యార్థి దశ నుండే పరిశ్రమల ఏర్పాటుకు ఆశక్తి చూపితే భవిష్యత్‌లో ఉద్యోగ అవకాశాలు మెరుగుపడే అవకాశముందన్నారు. ముఖ్యంగా మానభారత దేశంలో తయారు కాబడిన వస్త్రాలు, నిత్యావసర వస్తువులు కూరగాయల , పండ్లకు విదేశాల్లో మంచి డిమాండ్ వుందని అన్నారు. నాణ్యమైన కూరగాయలు, పండ్లు నిల్వ వుంచేవిధంగా విజయనగరం జిల్లాలో కేంద్ర ప్రభుత్వం సహకారంతో కోల్డ్ స్టోరేజ్ ఏర్పాటు చేసేవిధంగా చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ విజయనగర్ బయోటెక్ ప్రైవేట్ లిమిటెడ్ డి.తిరుపతి రాజు, ఎక్సపోర్ట్ ఇనస్పెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా డైరెక్టర్ డాక్టర్ ఎస్ .కే సెక్సీన, ఇండస్ట్రీ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా అడిషనల్ ఎకనామిక్ అడ్వైజర్ సంగీత సెక్సీనా, ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ పి.కృష్ణయ్య, అంతర్ జాతీయ ఆసీక్రెడిటేషన్ బోర్డు సభ్యులు అనిల్ జవహారి, ఇండస్ట్రియల్ క్వాలిటీ ప్రిన్సిపాల్ అనుపమ కౌల్, వివిద కళాశాలలకు చెందిన విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గున్నారు.

## విశాఖలో వైభవంగా

# కోటి లింగాభిషేకం







విశాఖపట్నం: విశాఖ ఆర్కే బీచ్‌లో కోటిలింగాభిషేకం, మహా కుంభాభిషేకం కార్యక్రమాలు వైభవంగా జరుగుతున్నాయి. శివలింగాలకు అభిషేకాలు చేసేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు ఇసుక తిన్నెలపై బారులు తీరారు. మధ్యాహ్నం మూడు గంటల వరకూ కోటిలింగాలకు అభిషేకాలు జరగనున్నాయి.





రాజ్యసభ సభ్యుడు టి. సుబ్బరామిరెడ్డి నిర్వహిస్తున్న మహా శివరాత్రి కార్యక్రమాలు నిర్విరామంగా 22 గంటల పాటు కొనసాగనున్నాయి. మధ్యాహ్నం రుద్రయాగం జరిగిన తరువాత... ఈశ్వర ఆరాధన కార్యక్రమం, శివ తాండవం, సాలూరు భాస్కరరావు భక్తి రస సంగీత కచేరి జరగనున్నాయి. టీఎస్ఆర్ లలిత కళా పరిషత్ ఆధ్వర్యంలో కైకాల సత్యనారాయణకు విశ్వనట సామ్రాట్ బిరుదు ప్రదానం చేసి సత్కరించనున్నారు. సాహిత్యకారులు, కళాకారులకు టీఎస్ఆర్ కళాపరిషత్ అవార్డుల బహూకరణ కార్యక్రమాలు జరగనున్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ సినీ నటుడు, శాసనసభ్యుడు నందమూరి బాలకృష్ణ హాజరుకానున్నారు. ఈ కార్యక్రమంలో మురళీ మోహన్, మోహన్ బాబు, బ్రహ్మానందం తదితరులు పాల్గొననున్నారు.

# వెబ్‌సైట్లో పోలవరం పూర్తి వివరాలు

### రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి దేవినేని ఉమా



అమరావతి: ఆంధ్రప్రదేశ్ ప్రజల జీవనాడి ప్రాజెక్టు పోలవరం పనులు కొనసాగు తున్నాయని రాష్ట్ర భారీ నీటి పారుదల శాఖ మంత్రి దేవినేని ఉమా మహేశ్వరరావు స్పష్టం చేశారు.

ఇప్పటివరకు ఈ ప్రాజెక్టు కోసం రూ.12,915 కోట్లు ఖర్చు చేసినట్టు చెప్పారు. పోలవరం ప్రాజెక్టును 2019 నాటికి పూర్తి చేస్తామని ఆయన స్పష్టం చేశారు.

ఈ ప్రాజెక్టుకు సంబంధించిన పూర్తి వివరాలు వెబ్‌సైట్‌లో ఉంచామన్నారు.

పోలవరం నిర్మాణ పనుల పురోగతిని కేంద్రానికి ఎప్పటికప్పుడు తెలియపరుస్తున్నట్టు తెలిపారు. పోలవరానికి సంబంధించి ఏ ప్రశ్న అడిగినా సమాధానం చెబుతామన్నారు.

# 2017లో ప్రశంసలు.. 2018లో విమర్శలా?

### కేంద్ర నిధులు ఎలా ఖర్చు చేశారో చెప్పండి

### భాజపా ఎమ్మెల్సీ సోము వీర్రాజు




విజయవాడ: ప్రత్యేక హోదాపై ప్రజలను కొందరు కావాలనే గందరగోళానికి గురి చేస్తున్నారని భాజపా ఎమ్మెల్సీ సోము వీర్రాజు ఆరోపించారు. విజయవాడలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. విభజన హామీలు, బడ్జెట్‌లో నిధుల కేటాయింపుపై తెదేపా చేస్తున్న ఆరోపణలను తిప్పికొట్టారు. ఇప్పటివరకు కేంద్రం ఇచ్చిన నిధులను ఎలా వినియోగించారో రాష్ట్ర ప్రభుత్వం చెప్పాలని డిమాండ్ చేశారు. 2017 బడ్జెట్ తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు, రాష్ట్ర మంత్రులు కేంద్రాన్ని మెచ్చుకున్నారని.. ఏ రాష్ట్రానికి ఇవ్వనంతగా నిధులు ఇచ్చారని కొనియాడారని వీర్రాజు గుర్తుచేశారు. ఇప్పుడేమో అసలు నిధులే ఇవ్వలేదన్నట్లుగా విమర్శించడం తగదన్నారు. విభజన చట్టంలోని హామీలు నెరవేర్చేందుకు 2022 వరకు సమయం ఉందన్న సంగతి మరిచిపోతే ఎలా? అని ప్రశ్నించారు. రాష్ట్రానికి కేటాయించిన విద్యా సంస్థల నిర్మాణం శరవేగంగా జరుగుతున్నాయన్నారు. రాజధాని పరిపాలనా భవనాలకు రూ.1500 కోట్లు, ఉత్తరాంధ్ర జిల్లా అభివృద్ధికి రూ.2,500 కోట్లు కేంద్రం ఇచ్చిందని.. వీటన్నింటినీ ఎలా ఖర్చు చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. విభజన చట్టంలో లేని చాలా అంశాలను కూడా కేంద్రం చేసిందని గుర్తుచేశారు.

# శ్రీశైలానికి పోటెత్తిన భక్తులు

శ్రీశైలం: ద్వాదశ జ్యోతిర్లింగాల్లో ఒకటైన ప్రముఖ శైవక్షేత్రం శ్రీశైలం మహాశివరాత్రి శోభ సంతరించుకుంది. తెల్లవారుజాము నుంచే పాతళగంగలో పుణ్యస్నానాలు ఆచరించిన భక్తులు మల్లన దర్శనానికి పోటెత్తారు. ప్రధానాలయంలోనే కాకుండా క్షేత్రంలో వెలసిన వివిధ శివలింగాలను అందంగా అలంకరించి పూజలు చేస్తున్నారు. హోమాలు నిర్వహిస్తున్నారు.

భక్తిపారవశ్యంతో శ్రీశైలం పులకించిపోతోంది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

పాతాళగంగ పుష్కర ఘాట్లో పుణ్యస్నానాలు ఆచరించి మల్లన్నను దర్శించుకుంటే సకల పాపాలు తొలగిపోతాయని భక్తుల విశ్వాసం. దీంతో క్షేత్రానికి వచ్చిన భక్తులు పెద్దఎత్తున కృష్ణానదిలో స్నానాలు ఆచరిస్తున్నారు. స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకుంటున్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా అధికారులు గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచారు..












VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com